18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
సోమవారం | 03 మార్చి 2025 | పేజీలు 11

# మేం మారం..



రికార్డుల వ్యవహారం ప్రశ్నార్థకం

గుట్టలు గుట్టలుగా విలువైన కేసు షీట్ లు

చలనం లేని అధికారం యంత్రాంగం

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని రికార్డుల వ్యవహారం ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది. రికార్డు రూములో ఉన్న విలువైన కేసు షీట్ లు ప్రస్తుతం చెత్తబుట్టలా మారాయి. ఈ అంశానికి సంబంధించి నేటి దినపత్రిక సూర్య వరుస కథనాలను ప్రచురించిన మేం మారం అనే తీరుగా అధికార యంత్రాంగం వ్యవహరిస్తోంది. ఈ అంశానికి సంబంధించి ప్రత్యేకంగా గదిని కేటాయించిన ఆ గదిలో ఇతర శాఖకు చెందిన ఉన్నతాధికారికి సంబంధించిన ఫైల్స్ ఉండడంతో ఆయన దానిని ఖాళీ చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు.

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :

మిగతా 2లో

# ఘోర రోడ్డు ప్రమాదం





- రెప్పపాటులో ప్రమాదం చోటు చేసుకోవడంతో నలుగురు మృతి
- కన్నీరు మున్నీరుగా విలపించిన కుటుంబ సభ్యులు
- కమ్మూరు వద్ద ఘటన
- ఆటోను ఢీకొన్న కారు

**నగర శివారులోని జాతీయ రహదారిపై కూడేరు మండలం కమ్మూరు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆదివారం మధ్యాహ్నం జరిగిన ఈ సంఘటనలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృత్యువాత పడ్డారు.**





అనంతపురం క్రైం, కుడేరు, మేజర్ న్యూస్ : కమ్మూరు వద్ద ప్రయాణికులతో వెళుతున్న ఆటోను ఎదురుగా వచ్చిన కారు వేగంగా వచ్చే ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఉరవకొండ నియోజక వర్గంలోని ఉరవకొండ మండలం రాయంపల్లి గ్రామానికి చెందిన సరస్వతి (34) అక్కడికక్కడే మృతి చెందగా, ఆమె మూడు నెలల చిన్నారి విద్య శ్రీ నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. వీరితోపాటు చికిత్స పొందుతూ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నీలవేణి, జ్ఞానేశ్వ రి లు కూడా మృతి చెందారు. ఈ సంఘట నకు సంబంధించి పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. సింగనమల నియోజకవర్గంలోని గార్లదిన్నె మండలం మర్తాడుకు చెందిన సరస్వతి తన మూడు నెలల చిన్నారి పుట్టిన తర్వాత ఒడి బియ్యం పెట్టుకునీ తన భర్త ఊరు అయిన రాయంపల్లికి తన కుటుంబ సభ్యులు యోగేశ్వరమ్మ, నీలావతి, అచ్యుత కుమారస్వామి తో కలిసి ఆటో డ్రైవర్ తరుణ్ లు వెళ్లారు.

02



తాడిపత్రిలో పర్యటించిన

# యూరప్ దేశ కంపెనీ ప్రతినిధులు

**అరటి,దానిమ్మ పలు రకాల పండ్ల ఉత్పత్తులను యూరోప్ దేశానికి ఎగుమతులు ప్రోత్సహించండి : మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి**

తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి మండలంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, యూరప్ దేశ కంపెనీ ప్రతినిధులు ఆదివారం పర్యటించారు. మండల పరిధిలోని చుక్కలూరు గ్రామంలో ఉన్న సిద్ధార్థ కోల్డ్ స్టోరేజ్ యూనిట్ ని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ యూరప్ దేశానికి చెందిన కంపెనీ ప్రతినిధులతో కలిసి సందర్శించారు. అక్కడ ఉన్న కోల్డ్ గదులను సందర్శించి సంతృప్తిని వ్యక్తం పరిచారు. ఈ సందర్భంగా.. తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి సిద్ధార్థ కోల్డ్ స్టోరేజ్ కు వచ్చి యూరోప్ దేశానికి చెందిన పాట్రిక్ ని కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాడిపత్రి, అనంతపురం రైతుల నుంచి అరటి, దానిమ్మ

మిగతా 4లో

## హద్దులు దాటిన

# 'అధి'కారం!

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి పేద కూలీలకు, సన్నకారు రైతులకు ఉపాధి పనులు కల్పిస్తుంటే ఉపాధిహామీ సిబ్బంది మాత్రం అయిన వారికి, ఊర్లలో లేనివారిపేర్లతో బిల్లులు చేసుకొని ఉపాధి నిధులు ఊడ్చి పారేస్తున్నారు. వీరు చేసే ఈ ఉపాధి ఘనకార్యాలకు రాజకీయ రంగు పులిమి తమ సామాజిక వర్గాలకి మాత్రమే ఈ ఉపాధి పనులు అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. కొన్ని గ్రామాల్లోని క్షేత్ర సహాయకులు.**

వడ్డించేవాడు మనోడైతే వృద్ధులైనా, విద్యార్థులైనా, ఊర్లో లేకపోయినా ఉపాధి బిల్లు మాత్రం వచ్చేస్తుంది. ఇదంతా ఎందుకు చెప్పాల్సి వచ్చిందంటే సరిగ్గా ఇలాంటి వ్యవహారాలే ధర్మవరం రెవెన్యూ డివిజన్ లోని చెన్నేకొత్తపల్లి మండలంలో కొన్ని గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి సిబ్బంది లీలలు..







- ఊళ్ళో లేని బంధువులందరి పేర్లతోనూ ఉపాధి బిల్లులు...!
- కనిపించని పంచాయతీ తీర్మానపత్రం

- **ఇది ఓ క్షేత్ర సహాయకుడి లీలలు...!**
- ఇదిగో ఆధారాలు

అధికారులారా ఇక మీదే బాధ్యత

చెన్నేకొత్తపల్లి, మేజర్‌న్యూస్

### ఆ వివరాలను ఒకసారి పరిశీలిస్తే...

చెన్నేకొత్తపల్లి మండలం నాగసముద్రం గ్రామంలో పనిచేస్తున్న క్షేత్ర సహాయకుడు (ఫీల్డ్ అసిస్టెంట్ ) కూటమి ప్రభుత్వం ఏర్పడగానే విధులలో చేరి విపపరీతమైన ఉపాధి పనులను చేయించాడు. ఎంత బాగా చేయించాడంటే.. ఊర్లో నివాసం లేని తన బంధువులను ఉపాధి కూలీలుగా చూపించి బిల్లులు పెట్టించాడు. 10575 ఐడి నెంబర్‌తో పుట్టపర్తిలో నివాసం ఉంటున్న

మిగతా 4లో

నింబగల్లులో నేటి నుంచి..

# శ్రీ గురు సిద్ధావధూతల రథోత్సవాలు



- సోమవారం (నేడు) శ్రీ గురు సిద్ధప్ప స్వాముల ఆధ్వర్యంలో భిక్షాటన
- రేపు పంచమి మంగళవారం శ్రీ గురు అంజనదాసుల చిత్రపటం ఊరేగింపు
- షష్టి బుధవారం సాయంత్రం మహారథోత్సవం, రాత్రి 7.30 నిమిషములకు లంకా దహనం

ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండలంలోని నింబగల్ గ్రామంలో అవధూత సిద్ధప్ప స్వామి మఠంలో మూడు రోజుల పాటు రథోత్సవాలు నిర్వహించేందుకు గ్రామ ప్రజలు, భక్తాదులు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు మఠం ఏడవ పీఠాధిపతులు శ్రీ గురు సిద్ధప్ప స్వామి తెలిపారు. రథోత్సవ ఉత్సవ వివరాలను ఆదివారం పీఠాధిపతులు విలేకరులకు వెల్లడించారు. స్వస్తి శ్రీ క్రోధి నామ సంవత్సరం పాల్గుణ శుక్ల చవితి 2025 మార్చి 3వ తేదీ సోమవారం పగలు బిక్షాటన కార్యక్రమం శ్రీ గురు సిద్ధప్ప స్వాముల వారి

మిగతా 3లో




# మేం మారం..

▸▸ మొదటి పేజీ తరువాయి

అధికార యంత్రాంగం మాత్రం గదిని కేటాయించామని చేతులు దులుపుకున్నారు. సంబంధిత అధికారికి కిందిస్థాయి ఉద్యోగులు చెబితే ఆయన పెడచెవిన పెడుతున్నారే తప్ప కనీసం ఆ వైపుగా అడుగులు కూడా వేయడం లేదు. దీంతో ఏళ్ల తరబడిగా ఫైల్స్ వ్యవహారం ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారిందంటూ తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారికి అధికారులు చెప్పితే వింటారే తప్ప కిందిస్థాయి ఉద్యోగులు చెబితే వింటారా అంటూ బదిలిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఆసుపత్రి వ్యవహారం కంటే బయటి వారి వ్యక్తుల ప్రమేయం అధికంగా మారడంతో ప్రస్తుతం ఆసుపత్రి పరిధిలో ఇతర శాఖల వ్యవహారం అధికమైంది. ఓవైపు వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన కొన్ని అనుబంధ కార్యాలయాలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కొనసాగుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ప్రస్తుతం ఆయా విభాగాలకు కనీసం గదులు కూడా లేకుండా తీవ్ర అవస్థలు పడుతుండగా, మరోవైపు ఇతర శాఖల ప్రమేయంతో పార్కింగ్ కూడా తీవ్ర ఇబ్బంది కరంగా మారింది. ఇలాంటి నేపథ్యంలో ఇతర శాఖలకు ఇక్కడ గదులను కేటాయించి ప్రస్తుతం ఆసుపత్రి పరిధిలో ఉన్న అనేక అంశాలు ప్రశ్నార్థకంగా మారాయి. ఇప్పటికైనా అధికారులు తగిన చొరవతో చిత్తశుద్ధి వ్యవహరించి రికార్డు రూముకు పెద్ద ఎత్తున గదులను కేటాయించాలని కోరుతున్నారు.

## జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి అరికేరి జీవన్ కుమార్ వివాహ మహోత్సవం

### హాజరైన వాసగిరి మణికంఠ, గుమ్మనూరు నారాయణస్వామి



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** అనంతపురం పట్టణం శ్రీ చౌడేశ్వరి తోగటవీర క్షత్రియ భవన్ నందు జరిగిన అనంతపురం జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి అరికేరి జీవన్ కుమార్, లాస్య (ప్రవల్లిక) ల వివాహ మహోత్సవ కార్యక్రమానికి గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయభాద్యుడు వాసగిరి మణికంఠ, గుంతకలు టిడిపి ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, మరియు జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర లు హాజరై జనసేన పార్టీ మూల సిద్ధాంతాల్లో ఒకటైన పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి ప్రస్థానంలో భాగంగా మొక్కను బహుకరించి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ శుభకార్యంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు కసాపురం నందా, గాజుల రాఘవేంద్ర, సుబ్బయ్య, అమర్, విజయ్, శ్రీహరి మరియు పెద్ద ఎత్తున (జనసేన, తెలుగుదేశం, బిజెపి) కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎలా ఉన్నావు గౌస్ అన్న.. అంటూ ఆప్యాయంగా పలకరించిన మంత్రి నారా లోకేష్

### మంత్రి నారా లోకేష్ ను కలిసిన గౌస్ మొహిద్దిన్



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిది :** ఎలా ఉన్నావ్ గౌస్ అన్న అంటూ అనంతపురం జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ జిరాయితీ గౌస్ మొద్దిన్ మంత్రి నారా లోకేష్ ఆప్యాయంగా పలకరించిన ఘటన మంత్రాలయంలో చోటుచేసుకుంది. నిన్నటి రోజున మంత్రాలయంలో మంత్రి నారా లోకేష్ ను అనంతపురం మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్ కలిసారు. ఈ సందర్భంగా వారు ఇరువురు కొన్ని అంశాలపై చర్చించారు. రాష్ట్ర బడ్జెట్లో ముస్లిం మైనార్టీలకు అత్యధికంగా నిధులు కేటాయించడంపై రాష్ట్ర ముస్లిం మైనార్టీల తరపున కృతజ్ఞతలు తెలియజేసినట్లు గౌస్ పేర్కొన్నారు. ముస్లింలపై టిడిపి పార్టీ కున్న ప్రేమను మరోసారి నిరూపించుకుందన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ముస్లింల సంక్షేమం కోసం పాటుపడే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని, రానున్న నామినేటెడ్ పదవుల్లో కూడా ముస్లిం మైనార్టీలకు తగిన గుర్తింపు ఉంటుందని నారా లోకేష్ పేర్కొనట్లు గౌస్ తెలిపారు.

## రైతుల పాదయాత్ర పోస్టర్లు విడుదల

### -వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం కృష్ణమూర్తి

**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు మండలం ముద్దలాపురం గ్రామంలో ఆదివారం రైతుల పాదయాత్ర పోస్టర్ను విడుదల చేసిన .వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం కృష్ణమూర్తి ఈసందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్ చంద్రశేఖర్ రెడ్డి,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం కృష్ణమూర్తి మాట్లాడుతూ్ను జిల్లాలో 2024-25 ఖరీఫ్, రబీలో సాగుచేసిన మిరప, పత్తి, సీడ్ జొన్న, పప్పుశనగ ఇలా ఏ ఒక్క పంటకు గిట్టుబాటు ధరలులేవు. అమ్మబోతె అడవి, కొనబోతె కొరవి అన్నట్లు రైతుల పరిస్థితి దిగజారింది. లక్షల రూపాయల అప్పులతో సాగుచేసిన పంటల ధరలు పాతాళానికి పడిపోతున్న స్థితి నుండి ప్రభుత్వం తక్షణం అన్ని పంటలకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, గిట్టుబాటు ధర కల్పించాలి. అతివృష్టి, అనావృష్టి వల్ల 2024-25 ఖరీఫ్ రబీలో నష్టపోయిన పంటలకు నష్టపరిహారం, ఇన్సూరెన్స్ వెంటనే విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలి. రైతుల పక్షాన ప్రభుత్వం స్పందించాలని కోరుతూ 2025 మార్చి 7న ఉరవకొండలో ప్రారంభమై కలెక్టర్ ఆఫీస్ వరకు పాదయాత్ర జరుగుతుంది.



10వ తేది కలెక్టర్ ఆఫీస్ వద్ద జరుగు ధర్నాలో రైతులందరూ పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం కృష్ణమూర్తి రైతు సంఘం నాయకులు వీరప్ప నారాయణరెడ్డి చిదంబరమ్మ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంకటేశులు కరీము రాధాకృష్ణ మల్లికార్జున గ్రామ సర్పంచ్ ధనుంజయ విశ్వనాథ మల్లికార్జున్ రెడ్డి వెంకట్ స్వామి రామచంద్రారెడ్డి నారాయణస్వామి ధనంజయ శ్రీనివాసులు వీరప్ప కృష్ణమూర్తి దేవేంద్ర యోగానంద రెడ్డి తదితర గ్రామ రైతులు పాల్గొన్నార్ను





## సామాన్య కుటుంబంలో పుట్టి ఎస్సై ఉద్యోగం సాధించిన కాలువపల్లి వడ్డే అశోక్

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కాలువపల్లి గ్రామంలో సామాన్య కుటుంబంలో పుట్టి ఎస్సై ఉద్యోగం సాధించిన వడ్డే అశోకుడిని గ్రామంలో బంధువులు, తోటి మిత్రులు అభినందనలు తెలిపారు. వివరాల లోకి వెళితే కాలువపల్లి గ్రామనికి చెందిన వడ్డే వెంకటేశులు, భాగ్యమ్మ దంపతులకు ముగ్గురు కొడుకులు, కూతురు అందులో చివరివాడైనా వడ్డే అశోక్, తండ్రి వెంకటేశులు వడ్డే పనిచేస్తూ కష్టపడేవాడని ఇతనిది అతి సామాన్యమైన కుటుంబమని, ఇంటి పరిస్థితి గమనించిన అశోక్ బాగా చదివి పట్టదలతో 2024 బ్యాచ్ నందు ఎస్సై ఉద్యోగం ఎంపిక కావడంతో అనంతపురం పిటిసిలో ట్రైనింగ్ పూర్తి చేసుకొని శనివారం జిల్లా కేంద్రం పోలీస్ పరేడ్ మైదానంలో రాష్ట్ర హెూం శాఖ మంత్రి అనిత, డీఐజీ హరీష్ గుప్త వారి సమక్షంలో అవుట్ పారెడ్ నిర్వహించారు. పరేడ్ లో ఎస్సై డ్రెస్ (దుస్తులు) ధరించిన కుమారుని చూసి తల్లిదండ్రులు బంధువులు ఆనందంతో మురిసిపోయారు. అభినందనలు తెలిపిన వారిలో వడ్డే తిమ్మన్న (మాజీ సర్పంచ్) వి. ప్రసాద్, పద్మనాభ, హరి, సునీల్, ప్రభాకర్, సుధాకర్, అనిల్, వాసురాజు, నాగార్జున, తదితరులు ఉన్నారు.

## కన్నుల పండువగా గుడిబండ వీరాంజనేయ రథోత్సవం

### మారుమ్రోగిన వీరాంజనేయ నామం

### హెలికాప్టర్‌తో పూలు చల్లిన భక్తులు





**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వడ్డీ పాలెం గ్రామంలో గుడిబండ వీరాంజనేయస్వామి రథోత్సవం ఆదివారం కన్నుల పండుగ జరిగింది. కర్ణాటకలోని భక్తులు హెలిక్యాప్టర్ ద్వారా రథోత్సవం పై పూలు జల్లారు. వడ్డేపాలెం గ్రామంలో ప్రతి సంవత్సరం అనవయితీ జరిగే గుడిబండ వీరాంజనేయ స్వామి రథోత్సవ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ భక్తులే కాకుండా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు, కర్ణాటక నుండి లక్షలాది మంది భక్తులు కొంగుబంగారంగా కొలిచే గుడిబండ వీరాంజనేయస్వామి రథోత్సవంలో లక్షలాది మంది భక్తులు పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహించే రథోత్సవాన్ని ఈసంవత్సరం కూడా ఘనంగా నిర్వహించారు. రథం లాగుతున్న సమయంలో హెలికాప్టర్ ద్వారా పూలను జల్లటం భక్తులను ప్రత్యేకంగా ఆకర్షించింది. ఈ సందర్భంగా గ్రామ ప్రధాన వీధులతో పాటు ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. లక్షలమంది భక్తులు స్వామి రథని లాగి పళ్ళు, పరహారాలు స్వామి వారికి సమర్పించి వారి మొక్కుబడ్లు తీసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కళ్యాణదుర్గం సీఐ, కుందుర్పి ఎస్ఐ నగేష్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఘోర రోడ్డు ప్రమాదం

▸▸ మొదటి పేజీ తరువాయి



పెన్నుహెూబిలం వెళ్లి తిరిగి వస్తున్న కావ్య హరిత రంజిత్ యశ్వంత్ లోకేష్ లు ఎదురుగా వస్తున్న ఆటోను వేగంగా వచ్చి ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఒక్కసారిగా ఆటో కారు పక్కనే ఉన్న వ్యవసాయ పొలాల్లోకి దూసుకెళ్లాయి. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న కావ్య, హరిత, యశ్వంత్, రంజిత్, తో పాటు తరుణ్ లు గాయపడ్డారు. కారు అజాగ్రత్తగా నడిపిన తరుణ్ ను పోలీసులు కూడేరు పోలీస్టేషన్కు తరలించారు. గాయపడిన కావ్య హరిత యశ్వంత్ రంజిత్ లను ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఒక్కసారిగా ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొనడంతో పక్కకి వెళ్లిపోయిన ఆటోలో నుంచి కింద పడి సరస్వతి అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. తీవ్రంగా గాయపడిన వారిని కూడేరు పోలీసులు తమ వాహనంలో అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. చికిత్స పొందుతూ యోగేశ్వరి, విద్య శ్రీ, నీలావతిలో మృతి చెందారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## గిట్టుబాటు ధర కల్పించాలని రైతు సంఘం చేపట్టిన పాదయాత్ర

### కార్యక్రమాన్ని జయప్రదం చేయండి - ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిహెచ్ రాయుడు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** జిల్లాలో రైతులు పండించిన మిరప, పత్తి, పప్పుశనగ, సీడ్ జొన్నల పంటలకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 7వ తేదీ నుండి 10 తేదీ వరకు ఉరవకొండ నుండి జిల్లా కలెక్టర్ ఆఫీస్ వరకు రైతు పాదయాత్ర నిర్వహించబడునని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిహెచ్ రాయుడు తెలిపారు. బెలుగుప్ప మండల కేంద్రంలో స్థానిక హమాలి ఆఫీసు వద్ద పాదయాత్రకు సంబంధించిన గోడపత్రికలను స్థానిక నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా బీహెచ్ రాయుడు మాట్లాడుతూ అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, ధరలపై స్థితి కరుణ నిధిని ఏర్పాటు చేయాలని, ప్రభుత్వమే మిర్చి డబ్బి రకం, కడ్డీ రకానికి క్వింటాకు రూ.50వేలతో సింజెంటా, ఇతర రకాల మిరపకు 25 వేల రూపాయలతో కొనుగోలు చేయాలని, 2024-25 ఖరీఫ్ రబీలో నష్టపోయిన పంటలకు పంట నష్టపరిహారం ఇన్సూరెన్స్ ప్రకటించాలని, నష్టపోయిన మిర్చి రైతులకు ఎకరాకు లక్ష రూపాయలు పరిహారాలని ప్రకటించాలని, పప్పు సెనగ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి క్వింటా పదివేల రూపాయలతో ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, షరతులు లేకుండా క్వింటా పత్తి పదివేలతో కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పై డిమాండ్ల సాధన కోసం మరియు జిల్లాలో పంటలు పండించి గిట్టుబాటు ధరలు లేక తీవ్రంగా నష్టపోతున్న రైతులను ఆదుకునేందుకు ఈ పాదయాత్రను చేపడుతున్నామని ఈ పాదయాత్రలో రైతులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బికె బీమన్న, రైతు సంఘం మండల కార్యదర్శి శ్రీనివాసులు రెడ్డి, స్థానిక నాయకులు వేంకటేశులు, తిమ్మప్ప, మారెన్న, పాతన్న, నరసింహులు, మల్లి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు సాంకేతిక పరిష్కారాలు

### ఆటోనమస్ ఏఐ పరికరం - క్రాప్‌నౌ సీఈఓ మొహమ్మద్ కబీర్



కనేకల్లు, మేజర్ న్యూస్ : వ్యవసాయంలో రైతులు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలపై సాంకేతిక పరిష్కారాలు చూపడం కోసమే ఏఐ టెక్నాలజీ ఆటోనమస్ పరికరం ఎంతగానో ఉపయోగపడుతుందనీ క్రాఫ్ నౌ వ్యవస్థాపకులు సీఈవో మహమ్మద్ కబీర్ అన్నారు. బెంగళూరులోని నెస్లో అభివృద్ధి చెందిన అగ్రిటెక్ స్టార్టప్ కాప్ని బృందం ఇటీవల కనేకల్ ప్రాంతాన్ని సందర్శించింది. ఈ సందర్శనలో వారు రైతులతో ప్రత్యక్షంగా కలిసి వారి సమస్యలను అర్థం చేసుకున్నారు. వ్యవసాయంలో రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను గుర్తించి, సాంకేతిక పరిష్కారాలను పరిచయం చేశారు. సందర్భంగా సీఈఓ మొహమ్మద్ కబీర్ మాట్లాడుతూ.. రైతులు చాలా కాలంగా సంప్రదాయ పద్ధతులపైనే ఆధారపడి వ్యవసాయాన్ని కొనసాగిస్తున్నారు. అనుకున్న సమయానికి వ్యాధులను గుర్తించలేకపోవడం, రసాయనాల అధిక వినియోగం, మరియు కార్మికుల కొరత వంటి సమస్యలు వారిని వేధిస్తున్నాయి. క్రాప్ బృందం వారి అభిప్రాయాలను సేకరించి, ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పిస్తూ, సీడ్ టెక్నాలజీ అనే కొత్త పరికరాన్ని పరిచయం చేసింది. సీడ్ టెక్నాలజీ ఒక ఆటోనమస్ ఏ ఐ పరికరం, ఇది పంటల ఆరోగ్యాన్ని పరిశీలించి, వ్యాధులను ముందుగా గుర్తించి, వాటి తీవ్రతను అంచనా వేసి ఖచ్చితమైన చికిత్సలను సూచిస్తుంది. ఇది పంటకు అవసరమైన న్యూట్రిషన్, నీటి అవసరాలు, వాతావరణ మార్పులు తదితర అంశాలను విశ్లేషించగలదు. రైతులు దీన్ని ఉపయోగించడం వల్ల రసాయనాల వినియోగం తగ్గి, అధిక దిగుబడి సాధించవచ్చు అన్నారు. క్రాఫ్ వ్యవస్థాపకుడు మరియు సీఈఓ మొహమ్మద్ కబీర్ మాట్లాడుతూ, రైతులు తమ భూమి గురించి బాగా తెలుసుకుని వ్యవసాయాన్ని మరింత మెరుగుపరిచేందుకు టెక్నాలజీని ఉపయోగించుకోవాలి. వారి అవసరాలకు తగ్గట్టు ఏఐ పరిష్కారాలను అందించడమే మా లక్ష్యం అని తెలిపారు. క్రాప్ని బృందం రైతులతో మాట్లాడిన సమయంలో వారు ఏ ఐ ఆధారిత వ్యవసాయ పరిష్కారాలను ఆసక్తిగా స్వీకరించారు. రైతుల నుండి వచ్చిన ప్రతిస్పందనల ఆధారంగా భవిష్యత్తులో మరింత మెరుగైన పరిష్కారాలను అభివృద్ధి చేయనున్నట్లు కంపెనీ తెలిపింది. ప్రారంభ పరిశోధనల ప్రకారం, క్రాప్స్ పరిష్కారాలను రైతులు సమర్థవంతంగా ఉపయోగిస్తే 70-80 శాతం వరకు అధిక దిగుబడి సాధించవచ్చని అంచన వేస్తున్నారు. క్రాప్స్ మిషన్ కేవలం కొత్త టెక్నాలజీని ప్రవేశపెట్టడం మాత్రమే కాదు, రైతులకు నూతన పరిజ్ఞానం అందించి, వ్యవసాయాన్ని మరింత సుస్థిరంగా తీర్చిదిద్దడమే. కనేకల్ రైతులకు ఈ టెక్నాలజీ ఎలా ఉపయోగపడుతుందనే అంశాన్ని సమగ్రంగా అర్థం చేసుకుని, భవిష్యత్తులో మరిన్ని ప్రయోజనాలు కలిగించేందుకు ఈ బృందం కృషి చేస్తోంది అన్నారు. ఈ నూతన పరిజ్ఞానం కలిగిన పరికరంతో వ్యవసాయంలో తక్కువ ఖర్చుతో తక్కువ రసాయనయాలతో ఎక్కువ లాభాలు ఆర్జించే దిశగా ముందుకు వెళుతుంది అన్నారు.

## మిస్టర్ ఇండియా పోటీలలో చారుగుండ్ల శివ తేజ విజయకేతనం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : మిస్టర్ ఇండియా బాడీ బిల్డింగ్ పోటీలలో చారుగుండ్ల శివ తేజ విజయకేతనం ఎగరవేశారు. వివిధ రాష్ట్రాల వారు పాల్గొన్న మిస్టర్ ఇండియా పోటీలలో రెండవ స్థానము తో సిల్వర్ మెడల్ ను దక్కించుకున్నాడు. గత రాత్రి బెంగళూరు లో జరిగిన ఎన్ బీ ఎఫ్ ఎఫ్ క్లాసిక్ ఆధ్వర్యం లో జరిగిన మిస్టర్ ఇండియా బాడీ బిల్డింగ్ పోటీలలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము తరుపున పాల్గొన్న చారుగుండ్ల శివ తేజ క్లాసిక్ మెన్ ఫిజిక్ 175 సెంటి మీటర్ల విభాగం లో రెండవ స్థానం లో నిలిచి సిల్వర్ మెడల్‌తో సత్తా చాటారు. తమ గురువు ముకేష్ గహ్లోట్ మార్గ నిర్దేశనం, తన తల్లిదండ్రుల ప్రోత్సాహం, నిరంతర కఠోర శ్రమ, అంకుట దీక్ష, పట్టుదలే విజయానికి కారణమని శివ తేజ తెలియజేశారు. ఇంకా బాడీ బిల్డింగ్ లో తాను సాధించాల్సినది చాలా ఉందని దాని కోసం ఎంత కష్టమైన భరించడానికి సిద్ధమన్నారు. ఈ సందర్భంగా ఆయన తల్లి తండ్రులు మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్ర ప్రసాద్, టీచర్ అరుణ,వైద్య అధికారులు మరియు సిబ్బంది మరియు అనంత నగర వాసులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## నింబగల్లులో నేటి నుంచి..

## శ్రీ గురు సిద్ధావధూతల రథోత్సవాలు

›› మొదటి పేజీ తరువాయి

ఆధ్వర్యంలో జరుగునని తెలిపారు. 2025 పంచమి మంగళవారం రాత్రి 7 గంటలకు శ్రీ గురు అంజన దాసులు వారి చిత్రపటం లత్త వరం శ్రీరామదాసు కుమారుడు కృష్ణయ్య ఇంటి నుంచి మఠం సన్నిధికి ఊరేగింపుతో బయలుదేరునున్నట్లు చెప్పారు. అనంతరం అదే రోజు రాత్రి 9.15 నిమిషములకు జెండా ప్రతిష్టాపన ఉండునని తెలిపారు. తదుపరి శ్రీశ్రీశ్రీ భగలాముఖీ అమ్మవారి పూజ తదనంతరం అన్నదానం, నంది కోలాటాలతో పురంతర ఖడ్గములు చెప్పుకుంటూ గంగపూజ నిర్వహించి గంగను తెచ్చుట, ఆలూరు శ్రీ గురు సిద్దేశ్వర స్వాముల వారి జీవ సమాధి నుంచి తెచ్చిన తీర్థమును, జెట్టి రామాంజనేయులు కుమారుడు బసప్ప ఇంటి నుంచి తెచ్చుట, తెల్లవారుజామున బలి అన్నము వేసిన తర్వాత ఉత్సవము జరుపుట, చివరిగా కార్ణీకము ( భవిష్యవాణి ) చెప్పుటతో రెండో రోజు ఉత్సవాలు ముగుస్తాయని వివరించారు. 2025 మార్చి 5వ తేదీ షష్టి బుధవారం సాయంత్రం 4.35 నిమిషాలకు మహా రథోత్సవం వైభవంగా గ్రామ పురవీధుల వెంబడి కొనసాగనున్నట్లు తెలిపారు. అదే రోజు రాత్రి 7.30 నిమిషములకు గ్రామస్తులు, భక్తాదుల ఆధ్వర్యంలో లంకా దహనం కోలాహలంగా జరుగునని అవధూత శ్రీ గురు సిద్ధప్ప స్వామి వెల్లడించారు. ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ గురు సిద్ధా వదూతల వారి మహా రథోత్సవానికి పెద్ద ఎత్తున భక్తులు తరలిరావాలని పీఠాధిపతులు పిలుపునిచ్చారు.



## పీ.యం.డీ.యస్ వల్ల భూమిలో అన్నిరకాల పోషకాలు పంటలు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : రాయదుర్గం డివిజన్ గుమ్మగట్ట మండలం 75వీరాపురం గ్రామనికి చెందిన నాగరాజు నాయక్ 2.00 ఎకరాలు పొలంలో పీ.యం.డీ.యస్ విత్తనాలు విత్తనా శుద్ధి చేసి, ఘన జీవామృతంతో పాటు విత్తనాలు వేయడం జరిగింది. ప్రధాన పంటలు. 5రకలు, సజ్జ ఆముదం కంది అనుములు గోరుచిక్కుడు,18 రకాలు జీవవై విద్య పంటలు పెట్టడం జరిగింది. పీ.యం.డీ.యస్ వల్ల భూమిలో అన్నిరకాల పోషకాలు పంటలుకు అందుబాటులో ఉంటాయి. 50 శాతం కలుపు రాదు, భూమిలో తేమ నిలువ శక్తి పెరుగుతుంది,భూమి కోతకు గురి కాదు,పంట దిగుబడి పెరుగుతుంది .రెతు నాగరాజు నాయక్, డివిజన్ ఇంచార్జ్ యం.టీ. భీమన్న,యూనిట్ ఇంచార్జ్ టీ. సత్యనారాయణ, ఐ.సీ.ఆర్.పీ.నీలా బాయి,యన్. యఫ్.ఐ. ప్రభుదేవ్, యల్2 బాలు నాయక్, ఎల్ 2 శంకర్ నాయక్, ఎల్ 3 గోవిందు నాయక్, నారాయణ నాయక్ పాల్గొన్నారు.

## ప్రమాదపు అంచున విద్యార్థులు...

## గోడ కూలితే ప్రాణ నష్టమే!

### పట్టించుకోని విద్యాశాఖ అధికారులు



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండల కేంద్రంలోని కొండారెడ్డి ప్రభుత్వ పాఠశాల నందు గేటు గోడకు ఆనుకుని ఉన్న పాత రాతిగోడ కూలడానికి సిద్ధంగా ఉన్నది. ఈ ప్రభుత్వ పాఠశాల నందు చిన్నపిల్లలు చాలా మంది ఉన్నారు. పొరపాటున ఈ గోడ ఒక్క రాయి పిల్లల మీద పడిన లేదా పిల్లలు ఆ గోడ మీదకు ఎక్కిన ఆ గోడల నుండి ఒక రాయి అదుపుతప్పి పిల్లల మీద పడే అవకాశం ఉన్నది. విద్యాశాఖ అధికారులకు ఎంత చెప్పినా పట్టించుకోవడం లేదనీ విద్యార్థులు, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తపరిచారు. ఈ గోడను ఎవరూ పట్టించుకోవడం లేదు అని ప్రజలు చెబుతున్నారు. ఒకవేళ ఈ గోడ నుండి ప్రమాదం పిల్లలకు జరిగిన దానికి ఎవరు బాధ్యులని పిల్లల తల్లితండ్రులు అడుగుతున్నారు. దీనికి వివరణ ఎంఈఓ ని అడగగా ఆ గోడ మా పరిధిలో లేదు, ఆ గోడను ఆ ఇంటి వారే కట్టించాలని అంటున్నారు. అలాగే ఇంకో ప్రక్కన కూడా గోడలు పడిపోయినాయి. అందులో చెత్తా చెదారం నుండి విషపూరితమైన పురుగులు కూడా రావచ్చు, దానిని కూడా అధికారులు ఆలోచించాలని, వెంటనే మరమ్మత్తులు చేయించాలని లేకపోతే దానికి కారణం ప్రభుత్వ అధికారులధే బాధ్యత అని పిల్లల తల్లిదండ్రులు అంటున్నారు. చిన్నపిల్లలు చదువుకున్న చోట ఇలాంటి ప్రమాదకరమైన గోడలు ఉన్న అధికారులు సూచిస్తున్నట్లు ఉన్నారు. ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే ఎవరూ బాధ్యత వహిస్తారు. ప్రమాదం జరిగినంక మేలుకొవడం కన్నా అధికారులు ముందే మేలుకుంటే ప్రమాదాన్ని అరికట్టవచ్చు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ గోడను వారితో మాట్లాడి మరమ్మతులు చేయించేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## సీఎం చంద్రబాబు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన

### మాజీ మంత్రి సాకే శైలజానాథ్



శింగనమల, మేజర్ న్యూస్ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి డైరెక్ట్‌గా కానీ, ఇన్ డైరెక్ట్‌గా కానీ పనులు చేసే పరిస్థితి ఏ స్థాయిలో కూడా రాకూడదని అలా చేస్తే పాముకు పాలు పోసినట్టే అంటూ ముఖ్య మంత్రి హెూదాలో ఉన్న చంద్రబాబు వ్యాఖ్యానించడం ఆయన దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని శింగనమల మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్ తెలియజేశారు. చంద్రబాబు చేసిన సీఎంగా రాజ్యాంగ బద్ధంగా ఉన్న వ్యక్తి ఇలా మాట్లాడడం తగదని,తక్షణం ఆ వ్యాఖ్యలను ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి సీఎంగా ఉన్నప్పుడు అందరినీ సమానంగా చూడాలని హితవు పలికారు. టీడీపీ, బీజేపీ, జనసేన వాళ్లకు మాత్రమే చంద్రబాబు ముఖ్యమంత్రా మీకు ఓటు వేసిన వాళ్లకు మాత్రమే మీరు ముఖ్యమంత్రా అని ప్రశ్నించారు. దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి కూడా చంద్రబాబులా మాట్లాడలేదని అన్నారు. వైఎస్ జగన్ సీఎంగా ఉన్నప్పుడు సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చూశారని తెలిపారు. సంక్షేమ పథకాలు వైసీపీ సానుభూతిపరులకు అందకూడదన్నట్లు చంద్రబాబు చెబుతున్నారు. సీఎం హెూదాలో ఆయనే ఇలా మాట్లాడితే అధికార పార్టీ ఎమ్మెల్యేలు వాళ్ల నియోజకవర్గాల్లో ఎలా వ్యవహరిస్తారో గమనించవచ్చని అన్నారు. కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందించిన ఘనత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కు తుందన్నారు. సీఎం చంద్రబాబు తన వైఖరిని వెంటనే మార్చుకోవాలని సూచించారు.

## రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

### రైతులకు పంట నష్టపరిహారం ఇన్సూరెన్స్ ప్రకటించాలి

### రైతులను, కౌలు రైతులను ఆదుకోవాలి



కనేకల్లు, మేజర్ న్యూస్ : రైతులు పండించిన పంటలు మొక్కజొన్న, పప్పుశనగ, జొన్నలు తదితర పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధరలు కల్పించి కొనుగోలు చేయాలని ఏపీ రైతు సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మార్చి ఏడో తేదీ నుండి ఉరవకొండ నుండి రైతులతో పాదయాత్ర చేపట్టిక 10న కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఏపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిహెచ్ రాయుడు, రైతు సంఘం జిల్లా సినయర్ నాయకులు కె జయచంద్ర రెడ్డి, సిఐటీయు నాయకులు కోరే నాగరాజు, వైటీ నాగిరెడ్డి, శర్మాస్ వలి పాల్గొని పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి హెచ్ రాయుడు మాట్లాడుతూ జిల్లాలో 2024-25 ఖరీఫ్, రబీలో సాగుచేసిన మిరప, పత్తి, సీడ్ జొన్న, పప్పుశనగ ఇలా ఏ ఒక్క పంటకు గిట్టుబాటు ధరలు లేవు. లక్షల రూపాయల అప్పులతో సాగుచేసిన పంటల ధరలు పాతాళానికి పడిపోతున్న స్థితి నుండి ప్రభుత్వం తక్షణం అన్ని పంటలకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, రైతాంగాన్ని ఆదుకోవాలి. రైతుల పక్షాన ప్రభుత్వం స్పందించాలని కోరుతూ 2025 మార్చి 7న ఉరవకొండలో ప్రారంభమై కలెక్టర్ ఆఫీస్ వరకు పాదయాత్ర జరుగుతుంది. 10వ తేది కలెక్టర్ ఆఫీస్ వద్ద జరుగు ధర్నాలో రైతులందరూ పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు .

## ఏపీ కాపు బలిజ సంఘం కార్యదర్శిగా అలివేలు శ్రీనివాసులు ఎంపిక



కనేకల్లు, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ జాతీయ కాపు బలిజ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా అలివేలు శ్రీనివాసులను నియమించినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా అలివేలు శ్రీనివాసులు స్వగృహమునందు బలిజ సంగం పెద్దలు స్నేహితులు పెద్ద సంఖ్యలో పాల్గొని శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జాతీయ కాపు బలిజ సంఘం కార్యదర్శి అలివేలు శ్రీనివాసులు మాట్లాడుతూ నా మీద నమ్మకంతో జాతీయ నాయ కులు ఇంత పెద్ద బాధ్యతను అప్పగించినం దుకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. శక్తి వంచన లేకుండా వారి అప్ప చెప్పిన బాధ్యతను నెరవేరుస్తానని అన్నారు. కనేకల్ బలిజ సంఘం గౌరవాధ్యక్షులు ప్రకాష్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం పెద్దలు అలివేలు జీవనమూర్తి, రాయదుర్గ నియోజకవర్గం బిజెపి అసెంబ్లీ కన్వీనర్ హీరోజీ రావు, హారే సముద్రం సర్పంచ్ తిప్పేస్వామి, లక్ష్మీనారాయణ, రామకృష్ణ, శ్రీనివాసులు, వన్నూరు స్వామి, గోవిందు, గౌనెప్ప, విజయకుమార్, రాజన్న, రాజశేఖర్ పాల్గొన్నారు.



## తాడిపత్రిలో పర్యటించిన యూరప్ దేశ కంపెనీ ప్రతినిధులు

▸▸ మొదటి పేజీ తరువాయి

మొదలగు పండ్ల ఉత్పత్తులను సేకరించి యూరోప్ దేశాలకు ఎగుమతులు ప్రోత్సహించాలని కోరారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు ఇరాన్, ఇరాక్, దుబాయ్ లాంటి అరేబియా దేశాలకు జిల్లా ఉత్పత్తులను పంపించడం జరుగుతోందని, స్విట్జర్లాండ్, ఇంగ్లాండ్, రష్యా లాంటి దేశాలకు కూడా జిల్లా ఉత్పత్తులని పంపించేందుకు కోసం యూరప్ ప్రతినిధిని జిల్లాకు పిలిపించి క్షేత్రస్థాయిలో పర్యటించడం జరిగిందని జిల్లా ఉద్యాన శాఖ అధికారి నరసింహారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ హార్టికల్చర్ దేవమునిరెడ్డి, రాప్తాడు ఉద్యాన అధికారి రత్నకుమార్, పుట్లూరు ఉద్యాన అధికారి శైలజ, తాడిపత్రి ఉద్యాన అధికారి ఉమాదేవి, గ్రామ ఉద్యాన సహాయకులు, ఎస్కే కంపెనీ ప్రతినిధి నరసింహారెడ్డి, గ్రీన్ ట్రాఫిక్ ప్రతినిధి రామోజీ, నోవా కంపెనీ ప్రతినిధి ప్రసాద్ రెడ్డి, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బెస్తరపల్లిలో యాదవుల జాతర



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బెస్తరపల్లి గ్రామంలో మూడు రోజులపాటు జరిగే యాదవుల జాతర కార్యక్రమం ఆదివారం ఘనంగా ఘనంగా ప్రారంభమైంది. శ్రీ బొమ్మలింగేశ్వర స్వామి మరియు శ్రీ క్యాతలింగేశ్వర స్వాముల వారికి ప్రత్యేక జాతరలో నియోజకవర్గంలోని వివిధ గుడకట్లకు భక్తులు పాల్గొన్నారు. యాదవ కులస్తుల ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాల ప్రకారం దాదాపు 94 సం.రాలు తరువాత కుందుర్పి మండలం బెస్తరపల్లి గ్రామంలో శ్రీబొమ్మలింగేశ్వర స్వామి మరియు శ్రీక్యాతలింగేశ్వర స్వాముల జాతరను భారీ స్థాయిలో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా 101యాదవ కులదైవాలకు సామూహికంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం ఇక్కడి ప్రత్యేకత. మొదటి రోజు వివిధ రకాల ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

## రంజాన్ మాసం వేళ మసీదుల్లో ఎలాంటి సమస్యలు ఉండకూడదు

**తాగునీరు, విద్యుత్‌కు అసౌకర్యం ఉండకూడదు**

**మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశం**

**ముస్లింలకు రంజాన్ మాసం ప్రారంభ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

**అనంతపురం, మేజర్ న్యూస్ ప్రతినిధి :** పవిత్ర రంజాన్ మాసం ప్రారంభ సందర్భంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలోని మసీదుల్లో ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూసుకోవాలని అధికారు లను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు. రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. నెల రోజుల పాటు అత్యంత నియమనిష్టలతో ఉపవాస దీక్షలు ఆచరించబోతున్న ప్రతి ఒక్కరికీ అల్లా దయతో అంతా మంచి జరగాలని ఆకాంక్షించారు.



నియోజకవర్గం పరిధిలోని మసీదుల్లో ఉపవాస దీక్ష విరమణ, ప్రార్థనల సమయాలలో విద్యుత్, వాటర్ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ఇప్పటికే గుర్తించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్, హెల్త్ ఆఫీసర్, విద్యుత్ అధికారులను ఆదేశించారు. అలాగే అర్బన్ నియోజకవర్గ పరిధిలోని 4 పంచాయతీలలో మసీదులలో కూడా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఎంపీడీవో, పంచాయతీ సెక్రటరీలను ఆదేశించారు. ఉదయం సాయంత్రం వేళల్లో ఉపవాస దీక్ష పరులకు తగిన సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.

## గుప్పెడంత గుండెకు భరోసా...

**రూ.40వేల విలువైన ఇంజక్షన్ ఉచితం**

**గుండెపోటు బాధితులకు కూటమి ప్రభుత్వం వరం**

**గుత్తి, మేజర్ న్యూస్ :** మారుతున్న జీవనశైలి బత్తిడి తదితర కారణాలతో ఇటీవల కాలంలో గుండెపోటు మరణాలు అధికమవుతున్నాయి. శారీరక శ్రమ లేకపోవడంతో ఊబకాయం వంటివి తోడై ఆధిక రక్తపోటు కు దారితీస్తు న్నాయి. ఫలితంగా చిన్న వయస్సులోనే గుండెపోటుకు గురవుతున్నారు. గుండెపోటు బాధితులకు మొదటి గంట సమయం చాలా కీలకం ఈ సమయంలో సరైన వైద్యం అందితే కొలుకునేందుకు అస్కారం ఉంటుందని వైద్య తెలిపారు. ఈ నేపథ్యంలో గుండేపోటు బాధితులకు ప్రాణం పోసేందుకు ఎన్డీయే ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రిలలో థ్రోంబోలిసిస్ ఇంజక్షన్లు ఉచితంగా అందుబాటులోకి తీసుకొచ్చింది. దీనిని (స్టేమి ఎలివేషన్ మయో కార్డియల్ ఇన్ ప్రాక్షన్ )పేరిట కార్యాక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోంది. ఈ ఇంజక్షన్ విలువ సుమారు రూ.40వేలు వరకు ఉంటుందని వైద్యులు తెలియజేశారు. గుండేపోటు బాధితులకు ప్రాథమిక చికిత్స అందించేవిదంగా చర్యలు తీసుకుంటోంది. గుండెపోటు వచ్చిన వేంటనే ప్రభుత్వ ఆసుపత్రి ని సంప్రదిసై రూ.40వేలు విలువ చేసే ఇంజేక్షన్ ను బాదితునికి వేస్తారు. ఒకప్పుడు జిల్లాలోని గుండె వ్యాది నిపుణలతో కూడిన హబ్ ఒక గ్రూప్



ఎర్పాటు చేసి బాధితులకు చికిత్సలు చేసేవారు. ప్రస్తుతం ఇంజేక్షన్ గుత్తి ప్రభుత్వ ఆసుపత్రి నందు అందుబాటులో ఉన్నట్లు వైద్యులు తెలిపారు. గుండెపోటు వచ్చిన వెంటనే స్థానిక ఆసుపత్రిలో చేరిన బాధితులను ఈసీజీ తీస్తారు. వైద్యులు సూచన మేరకు రోగికి ఇంజేక్షన్ వేసి మెరుగైన వైద్య సేవలకు జిల్లా ఆసుపత్రికి తరలిస్తారు.

**గుండె నొప్పి వస్తే నిర్లక్ష్యం చేయొద్దు :** గుండెనొప్పి వచ్చిన వెంటనే బాధితులు నిర్లక్ష్యం చేయకుండా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వేళ్లి వైద్య సేవలు పొందాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ యల్లప్ప పేర్కొన్నారు. గుండెపోటు వచ్చిన మొదటి గంట సమయం కీలకమైందన్నారు. కూటమి ప్రభుత్వంలో గుత్తి ప్రభుత్వ ఆసుపత్రుల్లో గుండెపోటును నివారించే ఇంజేక్షన్ లు ఆందుబాటులో ఉన్నాయన్నారు. ఇప్పటికే 26 మంది గుండెపోటు రోగులకు ఈ ఇంజేక్షన్ తో చికిత్స చేసినట్లు అయన పేర్కొన్నారు.

## సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో క్యాజువాలిటీ చిచ్చు

**● ఏర్పాటు లో సందిగ్దం ● సఖ్యతకు రాని వైద్యులు**

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** నగరంలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో వైద్యుల మధ్య క్యాజువాలిటీ చిచ్చు పెట్టింది. ఇటీవల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి తో పాటుగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకే షన్‌కు చెందిన అడిషనల్ డిఎంఈ ( అడ్మిన్) పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో తప్ప నిసరిగా క్యాజువాలిటీ ద్వారా వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఆయన వచ్చి నెల రోజులు గడుస్తున్న ఇప్పటివరకు ఆయన చెప్పిన వాటిలో ఏ ఒక్కటి పూ ర్తి చేయలేదు. క్యాజువాలిటీ ద్వారా అత్యవసర వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఇటీవల వైద్య బృందం ప్రత్యేకంగా సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో విధులు నిర్వహించే వైద్యులు ఉన్నతాధికారుల మాటలను లెక్కచేయ కుండా ఎలాంటి పరిస్థితుల్లోనూ క్యాజువాలిటీ ద్వారా వైద్య సేవలను అందుబాటులో తెచ్చే ందుకు ససేమీరా ఒప్పుకోలేదని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎవరికి వారు యమునా తీరుగా వ్యవహరి స్తూ క్యాజువాలిటీని ఏర్పాటు చేసే క్రమంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న దానినే సద్వినియోగం చేసుకోవాలని వారు ఉచిత సలహాను అందించినట్లు సమాచారం. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిర్వహిస్తున్న క్యాజువాలిటీలో దాదాపుగా 15 మంది



సీఎం ఓలు విధులు నిర్వహిస్తున్నారు. వారిని సూపర్ స్పెషాలిటీ తో పాటు గా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిర్వహిస్తున్న క్యాజువాలిటీలో విధులు నిర్వహిం చేలా ఏర్పాటు చేశారు. అయితే వారిలో కొంతమందిని సూపర్ స్పెషాలిటీలో ఉన్న క్యాజువాలిటీకి వాడుకునేందుకు జ్వరమా చూపాలని ఉన్నతాధికారులు చెప్పిన వినే పరిస్థితిలో లేరు. దీంతో ప్రస్తుతం అక్కడ క్యాజువాలిటీ ఏర్పాటు విషయంలో తీవ్రమైన సందిగ్ధం నెలకొంది. ఉన్నతాధికారులు చెప్పిన వినే పరిస్థితిలో వైద్యులు లేరని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్కడ ఇలాంటి పరిస్థితికి కారకులు ఎవరు అని ప్రశ్నిస్తున్నారు. సమయపాలన పాటించడం లేదంటూ విమర్శలు వెల్లువెత్తుతున్న తరుణంలో ప్రస్తుతం ఈ వ్యవహారం అత్యంత చర్చనీయాం గా మారాయి. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఏళ్ల తరబడిగా జరుగుతు న్న ఈ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి పెట్టి తగిన చొరవతో చర్యలు తీసుకోవాలని కోరు తున్నారు.

## హద్దులు దాటిన అధి"కారం!

▸▸ మొదటి పేజీ తరువాయి

దండు నాగరాజు, దండు సరిత దంపతులు ఒకరు ప్రయివేటు స్కూల్ టీచరుగా మరొకరు బిజినెస్ చేస్తున్నారు. వీరిద్దరూ నాగసముద్రంలో ఉపాధి పనులకు వెళ్లినట్టు బిల్లులు చేశారు.ఐడి నెంబర్ 10568 దండు ధనుంజయ, దండు శృతి దంపతులు బెంగళూరులో ఉద్యోగాలు చేస్తున్నారు. వీళ్ళు కూడా ఉపాధి పనులకు వెళ్లినట్టు బిల్లులు డ్రా చేశారు. ఐడి నెంబర్ 60227 దండు హర్షవర్ధన్, దండు హరిప్రియ వీరిద్దరు ధర్మవరంలో నివాసం ఉంటూ కేఫ్ నిర్వహిస్తున్నారు. వీరి పేర్లతో బిల్లులు పెట్టి డ్రా చేశారు. ఇదే గ్రామానికి చెందిన అశోక్ అనే యువకుడు రాజస్థాన్ లో ఉద్యోగం చేసుకుంటున్నాడు ఈ యువకుడి పేరుతోనూ, పవన్ కళ్యాణ్ అనే మరోయువకుడు బెంగళూరు లో జాబ్ చేస్తున్నాడు ఈ ఇద్దరి పేర్లతో కూడా ఉపాధి బిల్లులు డ్రా చేశారు.




### పంచాయతీ తీర్మానం లేకుండానే విధులలో చేరిన క్షేత్ర సహాయకుడు...?

ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధులలో చేరాలని అనుకున్నవారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం తాము చదువుకున్న సర్టిఫికెట్లతో పాటు పంచాయతీ సెక్రెటరీ, గ్రామ సర్పంచ్ సంతకాలతో కూడిన తీర్మాన పత్రాన్ని మండల అభివృద్ధి కార్యాలయంలో అందజేయాల్సి ఉంటుంది. అయితే ఈ గ్రామంలో పనిచేస్తున్న క్షేత్ర సహాయకుడు పంచాయతీ తీర్మాన పత్రం కూడా లేకుండా రాజకీయ పలుకుబడితో విధులలో చేరినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనపై నాగసముద్రం గ్రామ సర్పంచ్ సుధారాణిని సంప్రదించి సమాచారం కోరగా పంచాయతీ సెక్రటరీని గాని సర్పంచులు కానీ సంప్రదించకుండా విధులలో చేర్చుకున్న అధికారులకే ఆ విషయం తెలియాలన్నారు. పంచాయతీ తీర్మాన పత్రం తాము ఇవ్వకుండానే ఎలా విధులలో చేర్చుకుంటారని ఎదురుప్రశ్నించారు. ఈ సమాచారం పై మండల అభివృద్ధి కార్యాలయంలోని ఉన్నతాధి కారులను సమాచారం కోరగా మిగతా అన్ని పంచాయతీలకు సంబంధించిన ఫీల్డ్ అసిస్టెంట్లం దరూ పంచాయతీ తీర్మాన పత్రాలను అందజేశారని నాగసముద్రం గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ ఇవ్వలేదని ఇప్పుడే తమ దృష్టికి వచ్చిందని విచారణ చేస్తామని తెలిపారు.

### వృద్ధులకూ, విద్యార్థులకూ ఉపాధి పనులు, బిల్లులు...!

సాధారణంగా వృద్ధులకు విద్యార్థులకు ఉపాధి పనులకు వెళ్లకూడదు అన్న నిబంధనలు సైతం ప్రభుత్వం అమలు చేస్తోంది. అయితే ఇక్కడి క్షేత్ర సహాయకుడిని అడిగే వారు లేరని వృద్ధులకు, విద్యార్థులకు సైతం జాబ్ కార్డులు చేయించి ఉపాధి బిల్లులు సైతం మంజూరు చేయించిన ఘనత ఈ గ్రామంలో పనిచేస్తున్న క్షేత్ర సహాయకుడిది.



## ఏఐసిసి అధ్యక్షుడితో రఘువీరా భేటీ..

మడకశిర మేజర్ న్యూస్:ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేను బెంగళూ రులోని తన నివాసంలో మాజీమంత్రి సిడబ్ల్యూసి మెంబర్ ఎన్,రఘువీరారెడ్డి కలిసి మల్లికార్జున ఖర్గేతో పలు విషయాల గురించి చర్చించుకున్నారు ఈ సమావేశం లో మాజీ మంత్రి రఘువీరతో పాటు ఇతర కాంగ్రెస్ నాయకులు కూడా మల్లికార్జున ఖర్గే తో తన నివాసంలో కలవడం జరిగినది.

## హెూలీ పేరుతో డబ్బు వసూళ్లు వద్దు

కదిరి టౌన్, మేజర్ న్యూస్: ఈనెల 14న హెూలీ పండుగ సందర్భంగ గిరిజన సోదరులు అత్యంత వైభవంగా పండుగను కోవడం జరుగుతుంది. అయితే కొందరు బంజార మహిళలు పట్టణాలు, గ్రామాల్లో డబ్బు వసూలుకు పాల్పడుతున్నారని, ఇది మంచి సాంప్రదాయం కాదని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు రాంప్రసాద్ నాయక్ అన్నారు. మనకు భారత రాజ్యాంగం ఎంతో ప్రాముఖ్యత కల్పించి రిజర్వేషన్ కల్పించిందని, గిరిజనులు కూడా అందరిలాగా పండుగను జరుపుకోవాలని ఇలాంటి సాంప్రదా యానికి స్వస్తి పలకాలని కోరారు.

## రాష్ట్ర బడ్జెట్లో ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి పెద్ద పీట

### – కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన దళిత సైన్యం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ ముత్యాలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఐదేళ్ల తరువాత రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి బడ్జెట్లో కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని దళిత సైన్యం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ ముత్యాలు ఆదివారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి, సంక్షేమాన్ని విస్మరించి , కార్పొరేషన్లకు నిధులు ఇవ్వకుండా నిర్వీర్యం చేసిందని ధ్వజమెత్తారు. 27 రకాల ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలను రద్దు చేశారని, సబ్ ప్లాన్ నిధులను ఇతర ఇతర పథకాలకు మళ్లించి ఎస్సీ, ఎస్టీలకు ద్రోహం చేసిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 నెలల పాలనలోనే నిధులు కొరత ఉన్న ఎస్సీ, ఎస్టీల ఆర్థిక అభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో ఎస్టీల సంక్షేమానికి రూ. 8,159 కోట్లు, ఎస్సీల సంక్షేమానికి రూ.20,281 కోట్లు పెద్ద ఎత్తున నిధుల కేటాయించి ప్రాధాన్యత ఇచ్చిందని హర్షం వ్యక్తం చేశారు. ఇందులో ఎస్సీ కార్పొరేషన్, సంక్షేమ వసతి గృహాలు, ఎస్సీ, ఎస్టీల సంక్షేమ పథకాలకు అధిక నిధులు కేటాయించి ఈ వర్గాల ప్రజల ఆర్థిక అభివృద్ధికి కృషి చేయడం హర్షనీయమని పేర్కొన్నారు. బడ్జెట్లో ఎస్సీ ఎస్టీలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయింపు పై ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు ఏపీ ముత్యాలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## తాడిపత్రి, గుత్తిఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

### – ఘన విజయం సాధించిన తాడిపత్రి మున్సిపాలిటీ టీం

తాడిపత్రి మేజర్ న్యూస్ :తాడిపత్రి పట్టణం లోని గవర్నమెంట్ జూనియర్ కళాశాల మైదానంలో గుత్తి, తాడిపత్రి మునిసిపాలిటీ సభ్యులకు ఫ్రెండ్లీ మ్యాచ్ ఆదివారం హెూరాహెూరీ గా జరిగింది. మొదట తాడిపత్రి మున్సిపాలిటీ కెప్టెన్ కొత్తపల్లి మల్లికార్జున టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్నారు. గుత్తి మున్సిపాలిటీ సభ్యులు బ్యాటింగ్ ఉంచుకొని 9 వికెట్ల నష్టానికి16 ఓవర్లకు108 పరుగులు సాధించారు. అనంతరం తాడిపత్రి మున్సిపాలిటీ బ్యాటింగ్ చేసి 5 వికెట్ల నష్టానికి 14 ఓవర్లకు 109 పరుగులు తో ఘన విజయం సాధించారు. ఇందులో కెప్టెన్ మల్లికార్జున 53 పరుగులు చేసి విజయానికి దోహదపడ్డారు. మ్యాచ్ గెలుపు అనంతరం తాడిపత్రి మున్సిపల్ కమిషనర్ మరియు సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.




## ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**ధర్మవరం మేజర్ న్యూస్:** ఉద్యోగుల సమస్యలను కూటమి ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేఆర్ సూర్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలోని సీఎన్బీ పంక్షన్ లో ఆదివారం ప్రథమ కౌన్సిల్ మమహాసభ నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్యోగులసంఘంజిల్లా అధ్యక్షుడు భాస్కరరెడ్డి అధ్యక్షతన నిర్వహిం చిన ఈ మహాసభకు ముఖ్యఅతిదులుగా ప్రభుత్వ ఉద్యోగులసంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రదానకార్యదర్శులు సూర్యనారాయణ, రమేశ్ కుమార్లు హాజరయ్యారు. ఈసం దర్భంగా రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రిసత్యకుమార్యాదవ్ పోన్ ద్వారా తన సం దేశాన్ని ఉద్యోగులకు వినిపిస్తూ ఉద్యోగుల పక్షాన మా కూటమి ప్రభుత్వం ఉంటుం దన్నారు. ఉద్యోగుల సమస్యలను ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మంత్రిదృష్టికి తీసుకురాగాతక్షణమే వాటిని పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు సూర్యనారాయణ మాట్లాడుతూ... పీఆర్సీపై ప్రభుత్వం తక్షణమే జ్యూడిషియల్ పే కమిషన్ ఏర్పాటుచేయాలని, ఇప్పటికే ఆలస్యమైన దృష్ట్యా ఐఆర్ని ప్రకటించాలని, సరెండర్ లేవలను జీపీఎఫ్ లోన్ల ఆర్థిక






ప్రయోజనాలను తక్షణమే చెల్లించాలనిప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డీఏలు ఇప్పటికే మూడు పెండింగ్ లో ఉన్న వాటిని ఉద్యోగి యొక్క మనోభావాలను దృష్టిలో ఉంచుకుని ఒక డీఏని తక్షణమే విడుదల చేయాలన్నారు. మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్లో ఉన్న ఎస్ఆర్సీ సమస్యను.పదోన్నతుల సమస్యలను పరిష్కరించాలన్నారు. మూడు దశాబ్దాలుగా ఉన్న ఉ పాధ్యాయుల ఏకీకృత సమస్యను తక్షణం పరిష్కార మార్గం చూపాలన్నారు. సీపీఎస్ సమస్యకు చరమగీత పాడాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సమావేశంలో రాష్ట్రసీపీఎస్ ఉద్యోగులసంఘం రాష్ట్ర అధ్యక్షుడు పఠాన్ బాజి, గ్రామ సచివాలయ ఉద్యోగులసంఘం రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ జాక్, ఆర్టీసీ ఉద్యోగులసం ఘం అధ్యక్షులు కేదారనాథ్ పాల్గొన్నారు.

## వాహనాల నిబంధనలు తప్పక పాటించాలి

### – రూరల్ ఎస్సై శ్రీనివాసులు

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : రూరల్ పరిధిలోని వాహన దారులందరూ కూడా వాహనాల నియమ నిబంధనలు, చట్టాన్ని తప్పక పాటించాలని రూరల్ ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని కూనుతురు గ్రామ సమీపములో వాహనాల తనిఖీలను నిర్వహించారు. అనంతరం వాహనదారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి నూతనంగా వచ్చిన మోటార్ వెహికల్ చట్టము, జరిమానా గుర్చి తెలియజేశారు. అంతేకాకుండా ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘిస్తే కొత్తగా అమలు కానున్న మోటార్ వెహికల్ జరిమాణాలు కూడా తప్పక వేయబడునని తెలిపారు. మార్చి 1వ తేదీ నుండి మోటార్ వాహనాల చట్టం అమలులోకి వచ్చిందని తెలిపారు. అనంతరం జరిమానాల వివరాలను తెలియజేస్తూ హెల్మెట్ లేకపోతే వెయ్యి రూపాయలు, వాహనంలో వెనక కూర్చున్న వ్యక్తికి కూడా శిరస్రానం తప్పనిసరి అని లేనియెడల వెయ్యి రూపాయలు జరిమానా, డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి వేయి రూపాయలు, వాహనానికి బీమా లేకపోతే 1000 రూపాయలు, రెండోసారి పట్టుబడితే 2000 రూపాయలు, శబ్దం/పొగా కాలుష్యం చేస్తే 2000 రూపాయల నుంచి



4 వేల రూపాయల వరకు, డేంజరస్ పార్కింగ్ వద్ద వాహనము ఉంచితే 1500 రూపాయల నుండి 3వేల రూపాయల వరకు, ఓవర్ స్పీడ్ అనగా రేసింగ్ వెళితే 5000 రూపాయలు, డేంజరస్ డ్రైవింగ్ చేస్తే పదివేల రూపాయలు, మైనర్లు డ్రైవింగ్ చేస్తే వెయ్యి రూపాయలు జరిమాణాలు ఉంటాయని తెలిపారు. ప్రయాణికులను రవాణా వాహనాలలో ఎక్కిస్తే మనిషికి 200 చొప్పున జరిమాణాలు తప్పక విధిస్తామని తెలిపారు. కావున వాహనదారులు పై తెలిపిన నూతన చట్టాన్ని గౌరవిస్తూ సహకరించాలని తెలిపారు.

## ఘనంగా పెద్దమ్మ తల్లి జ్యోతి బోనాలు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎల్సికేపురం 26వ వార్డులో పెద్దమ్మతల్లి జ్యోతి బోనాల వేడుకలు అత్యంత వైభవం గా, భక్తాదులు అధిక సంఖ్య లో హాజరై, నిర్వహించుకు న్నారు. తొలుత భక్తాదులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.

నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ పెద్దమ్మ తల్లి జ్యోతి బోనాలు ఎల్సికే పురం ప్రజలు, భక్తాదుల ఆధ్వర్యంలో నిర్వహించడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. పెద్దమ్మ తల్లి అనుగ్రహం లేనిదే ఏ కార్యక్రమం కూడా విజయవంతం కాదని వారు స్పష్టం చేశారు. కావున ప్రతి ఒక్కరూ దైవచింతన తో జీవితాన్ని సుఖవంతంగా గడపాలని తెలిపారు.

## విద్యార్థుల వద్దకే వెళ్లి ఈకేవైసీ..

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని సంబంధించిన వివిధ పాఠశాలల విద్యార్థులు చదువుల కోసం ఇతర ప్రాంతాలలో ఉండడంతో వారు పరీక్షలు జరుగుతున్న సందర్భంలో ఇక్కడికి వచ్చి ఈ కేవైసీ చేయించుకోవడానికి వీలు లేకపోవడంతో సోమందేపల్లి చెందిన డీలర్ రమేష్ యాదవ్ అనంతపురం శ్రీ చైతన్య విద్యా పాఠశాలకు వెళ్లి విద్యార్థులతో ఈ కేవైసీ చేయించుకోవడం జరిగిందని, పలువురు ఆయన విధులు నిర్వహణలో సూపర్ అని పలువురు అభిప్రాయాలను మేజర్ న్యూస్ ద్వారా వ్యక్తపరిచారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ క్రిష్టప్ప, పత్రిక విలేకరి ఉన్నారు.



# అభివృద్ధి చూసి టిడిపిలో చేరాను - సర్పంచ్

**గోరంట్ల మండలం వైసిపి పార్టీ నుండి**
**200 కుటుంబాలు మంత్రి సవితమ్మ సమక్షంలో టీడీపీ లోకి చేరిక**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్ పార్టీకి చెందిన గోరంట్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ సరోజ నాగేనాయక్ వైయస్సార్ పార్టీకి బై బై చెప్పి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ సమక్షంలో పెనుగొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. గోరంట్ల సర్పంచ్ సరోజ నాగే నాయక్ తో పాటు పంచాయతీ పాలకవర్గ సభ్యులు పెద్దింటి రమేష్ గంగాధర్ పాటు 200 కుటుంబాలు నాగేనాయక్ ఆధ్వర్యంలో మంత్రి సవతమ్మ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. గోరంట్ల నుండి 100 వాహనలో ర్యాలీగా పెనుకొండ తరలి వెళ్లారు. పార్టీలో చేరిన వారందరికీ మంత్రి పసుపు కండవాలు వేసి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ మాట్లాడుతూ గోరంట్ల సర్పంచ్ సరోజ నాగేనాయక్ గతంలో మా పార్టీలో ఉన్నవారే తెలుగుదేశం పార్టీ కోసం బాగా కష్టపడి పని చేశారు కొన్ని అనివార్య కారణాల వల్ల వైకాపా చేరి అది అభిరుద్ధి నిరోధక పార్టీ అని తెలిసి మళ్ళీ సొంతగుటికీ రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎంతో మంది వైకాపా నుండి చేరేందుకు సిద్ధంగా ఉన్నారని మేము గేట్లు తెరిస్తే రాష్ట్రంలో వైఎస్ఆర్ పార్టీ ఖాళీ అవుతుందని వైకాపాలో ఉన్న నాయకులు, కార్యకర్తలు టిడిపిలో చేరకుండా జగన్ కు దమ్ముంటే అపుకోవాలని మంత్రి సవితమ్మ సవాల్ విసిరారు.. అనంతరం గోరంట్ల సర్పంచ్ సరోజ నాగ నాయక్ మాట్లాడుతూ గత వైయస్సార్ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పంచాయతీకి వచ్చిన నిధులను సైతం దారి మళ్లించి పంచాయతీలను సర్వనాశనం చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోనికి వచ్చిన 9 నెలల కాలంలో సుమారు 3 కోట్లు రూపాయలు పంచాయతీ అభివృద్ధి నిధులు వచ్చాయని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సోను శేఖర్, బాలకృష్ణ చౌదరి, మాజీ సర్పంచ్ లు నిడిమామిడప్ప, నరేష్, ఉత్తమరెడ్డి, పచ్చా అశోక్, హరి, బెల్లల చెరువు చంద్ర, గిరిధర్ గౌడ్, సురేంద్ర, స్టోర్ డీలర్ ఫణి రాజు, నాగరాజు, సురేష్, బొబ్బిలి రామ్మోహన్, నిమ్మల శ్రీధర్, అజ్మతుల్లా, మల్లాపల్లి మహమ్మద్, బుగానపల్లి అంజి, వేణు, మనోహర్ హరీష్ రెడ్డి ఇర్ఫాన్ తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే లక్ష్యం

**- యువర్స్ ఫౌండేషన్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే మా లక్ష్యము అని యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర, ఉపాధ్యక్షులు సుంకు సుకుమార్, కార్యదర్శి జయరాం, కోశాధికారి వంకదారి మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణములో ఉచిత ఐఓఎల్ కంటి వైద్య శిబిరమును నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ శిబిరానికి దాతలుగా మామిళ్ళ మాధవి లత, మామిళ్ళ తులసి ప్రసాద్, కీర్తిశేషులు షీలా గంగమ్మ, కీర్తిశేషులు షీలా పెద్ద ఈశ్వరయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు కీర్తిమాల, షీలా నాగేంద్రలు వ్యవహరించడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. అనంతరం యువర్స్ కమిటీ వారు ఘనంగా వారిని సత్కరించారు. ఇటువంటి శిబిరాలకు దాతల సహాయ సహకారాలను మరువలేమని తెలిపారు. ఈ శిబిరం యువర్స్ ఫౌండేషన్, జిల్లా అందత్వ నివారణ సంస్థ శ్రీ సత్యసాయి జిల్లా, నేత్ర జ్యోతి కంటి ఆసుపత్రి బెంగళూరు (బెంగళూరు వెస్ట్ లయన్స్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి) న ఆధ్వర్యంలో నిర్వహించామని తెలిపారు. నేత్ర జ్యోతి వైద్యులచే కంటి రోగులకు వైద్య చికిత్సలను అందించడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరానికి 119 మంది రోగులు రాగా అందులో 42 మంది ఆపరేషన్కు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. వీరందరికీ ఉచితంగా ఆపరేషన్లు, ఉచిత రవాణా సౌకర్యం కల్పించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార దర్శి గర్రె రమేష్ బాబు, పిఆర్వో రాధాకృష్ణ, డాక్టర్ సుబ్బారావు, క్యాంపు చైర్మన్ పోలా ప్రభాకర్, చాంద్బాషా, సత్రశాల మల్లికార్జున, సికె.రామాంజి, మాజీ అధ్యక్షులు బండ్లపల్లి రంగనాథ్, రామచంద్ర గుప్తా, జయంతి వినోద్ కుమార్, శివప్రసాద్, సికిందర్, బాలం ఆదిశేషులు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న మంత్రి సవితపై ప్రశంసలు



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత మరోసారి మానవత్వం చాటుకున్నారు. తీవ్రంగా గాయపడి బాధతో విలవిలాడుతూ, రోడ్డుపై నిస్సహాయంగా పడివున్న వ్యక్తిని గుర్తించి తన ఎస్కార్ట్ వాహనంలో ఆసుపత్రికి పంపించారు. అక్కడితో తన పని అయిపోయిందని భావించకుండా, బాధ్యయుతమైన నాయకు రాలిగా స్పందిస్తూ, ఆసుపత్రి వైద్యులకు ఫోన్ చేశారు. గాయపడిన వ్యక్తికి మెరుగైన వైద్యమందించాలని ఆదేశించారు. మంత్రి సవిత స్పందించిన తీరును చూసి స్థానికులు ప్రశంసలు కురిపించారు. ఈ సంఘటన పెనుకొండ పట్టణంలో శనివారం చోటుచేసుకుంది. పట్టణంలో ఓ పెళ్లి కార్యక్రమానికి హాజరైన మంత్రి సవిత తన స్వగ్రహానికి పయనమయ్యారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ కు రాగానే, రోడ్డుపై యాక్సిండ్ గురైన వ్యక్తి నిస్సహాయంగా పడి ఉండడాన్ని మంత్రి గమనించారు. తక్షణమే తన కాన్వాయ్ ను ఆపి, క్షతగాత్రుడిని పరిశీలించారు. తీవ్ర గాయం కావడంతో విలవిలలాడుతున్న బాధితుడిని తన ఎస్కార్ట్ వాహనంలో ఎక్కించి, స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులకు ఫోన్ చేసి, క్షతగాత్రుడికి మెరుగైన వైద్యమందించాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు తనకు బాధితుడి ఆరోగ్య పరిస్థితి గురించి తెలపాలని స్పష్టం చేశారు. మంత్రి సవిత ఆగమేఘాలపై స్పందించిన తీరును చూసి పెనుకొండ వాసులు అభినందించారు. గతంలోనూ పలు ప్రమాద సంఘటనలో మంత్రి స్పందించిన తీరును గుర్తు చేసుకుంటూ, ప్రశంసలు కురిపించారు.

# సోమందేపల్లిలో నేడు ఉచిత మెగా ఐ క్యాంప్

సోమందేపల్లి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక గ్రంధాలయం ప్రక్కన గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం కంటి పరీక్షలు నిర్వహించనున్నారు. పుట్టపర్తికి చెందిన పీస్ వెల్ఫేర్ సోసైటీవారి ఆధ్వర్యంలో డాక్టర్ బోగ్గుల సురేష్ సమక్షంలో కంటి వైద్యులు శ్రవంతి, శ్రీనివాసులు పర్యవేక్షణలో ఈ ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. అందుకోసం ఉదయం 10 గంటలకు ఈ ఐ కేర్ క్యాంప్ మొదలౌతుంది. కావున కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరు ఈ ఐ కేర్ క్యాంప్ కు హజరై, తమ కంటి వెలుగుని పెంచుకోవాలని క్యాంపు వారు కోరారు.

## పోతులయ్య స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**ఘన స్వాగతం పలికిన ఆలయ అర్చకులు..**



**రామగిరి మేజర్ న్యూస్:** రాప్తాడు నియోజకవర్గం, కనగానపల్లి మండలంలో ప్రఖ్యాతిగాంచిన దాదులూరు పోతులయ్య స్వామిని ఆదివారం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పరిటాల సునీతమ్మకు ఘనంగా స్వాగతం పలికారు. దాదులూరు గ్రామంలో, మార్చి 3, 4వ తేదీలలో అనగా రేపటి నుంచి రెండు రోజులపాటు జరగబోవు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారు, శ్రీ బంగారు లింగమయ్య స్వామి వారు, శ్రీ పోతలయ్య స్వామి వార్ల ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం స్థానిక నాయకులతో కలిసి దర్శించుకున్నారు..

## సత్ప్రవర్తనతో ప్రశాంతమైన జీవితాన్ని గడపండి



**ధర్మవరం మేజర్ న్యూస్:** సత్ప్రవర్తనతో మెలుగుతూ ప్రశాం తమైన జీవితాన్ని గడపాలని ధర్మ వరం డీఎస్పీ హేమంత్ కుమార్ రౌడీషీటర్లకు,సస్పెక్ట్స్ షీట్స్ సూచిం చారు. ఆదివారం టూటౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణంలో రౌడీషీట ర్లకు,సస్పెక్ట్స్ షీట్స్ లకు డీఎస్పీ కౌన్సిలింగ్ ఇచ్చారు.ఎవరైనా ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు పాల్పడిన అసాంఘిక కార్యక్రమాలకు ప్రేరేపించిన అటువంటి వారిపై చట్టప్రకారం కఠినచర్యలు తీసుకుంటామన్నారు.అదేవిధంగా ఎవరినైనా భయభ్రాంతులకు గురిచేసిన వారిపై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. చిన్నచిన్న ఘర్షణలకు దిగి కేసుల్లో ఇరుక్కొని మీజీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో టూటౌన్ సీఐ రెడ్డప్ప, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## హెల్త్ క్యాంపుతో రోగులకు ఉచిత వైద్య పరీక్షలు




**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక శ్రీ సాయి ఆసుపత్రి సహకారంతో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా హెల్త్ క్యాంపుతో 90మంది కి వివిధ రకాల వైద్య పరీక్షలు చేయించుకున్నారు. డాక్టర్ మహేశ్వరీ ఆధ్వర్యంలో ఈ వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. మారుమూల ప్రాంతాల్లో పేద ప్రజలకు ఇటువంటి ఉచిత వైద్య సేవలను అందించడం ఎంతో శుభ పరిణామమని, భవిషత్తులో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించాలని పలువురు నాయకులు, సిపియం పార్టి పెద్దలు, మాస్టర్ వీవర్స్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర, లక్ష్మిబాయి పాల్గోన్నారు. ఈ కార్యక్రమం బిగ్ టీవీ ఆధ్వర్యంలో నిర్వహించారు.

### ఎంపీ సమక్షంలో వైసిపి నుండి
## టీడీపీలోకి చేరిన 12 కుటుంబాలు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలో గల మలసముద్రం పంచాయతీ కి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు భాస్కర్ రెడ్డి మరియు ఆయన అనుచరులు మొత్తం 12 కుటుంబాలను స్థానిక సర్పంచ్, మరియు మండల ప్రధాన కార్యదర్శి, సువర్ణ అశ్వర్థ రెడ్డి ఆధ్వర్యంలో హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కే పార్థసారథి సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా పార్టీ లోకి సాదరంగా ఎంపీ బీకే పార్థసారథి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మల సముద్రం పంచాయతీ ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి, అవినాష్, కార్తీక్, మణి శేఖర్ రెడ్డి, బూదిలి రవి, బాలకృష్ణతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అలంకరణలో సిద్దేశ్వరుడు..



అమరాపురం మేజర్ న్యూస్: సత్యసాయి జిల్లాలోని అమరాపురం సమీపంలోని ప్రసిద్ధిగాంచిన హేమావతి సిద్దేశ్వర ఆలయంలో మానవ రూపంలో దర్శనమిస్తూ నిత్య పూజలు అందుకుంటూ భక్తులకు ఆయురారోగ్యాలను సుఖ సంతోష సౌభాగ్యాలను అందిస్తూ భక్తుల కోర్కెలు తీర్చే సిద్దేశ్వరుడు మహాశివరాత్రి పండుగ సందర్భంగా సిద్దేశ్వర ఆలయంలో జరిగే బ్రహ్మోత్సవాల్లో ఆదివారం రోజు వైభవంగా నిర్వహించే చిన్న రథోత్సవం పూలపల్లకి సందర్భంగా సిద్దేశ్వరుని ఆలయ అర్చకులు పలు రకముల పుష్పాలతో స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించడం జరిగినది ఈ ప్రత్యేక అలంకరణలో ఎంజేరు సిద్దేశ్వరుడు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ చిన్న రథోత్సవానికి చుట్టుపక్కల గ్రామాల భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వామివారిని దర్శించుకుని బ్రహ్మోత్సవంలో పాల్గొనడం జరిగింది.

## క్రికెట్ పోటీలో కేసిసి జట్టు విజయం



కదిరి టౌన్, మేజర్ న్యూస్: ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం నందు క్రికెట్ పోటీలు హోరాహోరి గా జరిగాయి. మొదట జరిగిన మ్యాచ్ నందు కోచింగ్ క్యాంపు జట్టు 130 పరుగులు చేయగా, సారథి సాయిప్రణీత్ 40 పరుగులతో రాణించాడు. ఆ తరువాత బ్యాటింగ్ చేసిన కదిరి క్రికెట్ క్లబ్ జట్టు తెజేశ్వని 3 వికెట్లు, నగేష్ 2 వికెట్లు తీయడం తో 15 పరుగులకే 5 వికెట్లు కోల్పోగా, ఎల్లప్ప 30, హరీష్ 25 లు రాణించి మ్యాచ్ ను చివరి ఓవర్ వరకు తీసుకెళ్లారు. చివరి ఓవర్ లో 6 బంతులకు 8 పరుగులు అవసరం కాగా చివరి బంతికి మూర్తి సిక్స్ సాధించి మంచి విజయం అందించారు. మరొక మ్యాచ్ అండర్ 12 జట్టు మధ్య జరిగింది. ఈ మ్యాచ్ కు కదిరి సీనియర్ క్రీడాకారులు అందరూ వచ్చి మ్యాచ్ ను తిలకించారు.

## మహాశివరాత్రి ఉత్సవాలు విజయవంతంపై అభినందనలు



లేపాక్షి,మేజర్ న్యూస్: ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ప్రముఖ పర్యాటక కేంద్రమైన లేపాక్షి లోని వీరభద్ర స్వామి దేవాలయం నందు ఫిబ్రవరి 25 నుంచి మార్చి ఒకటో తేదీ వరకు జరిగిన మహాశివరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించుకున్నాము. ఈ ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు, పర్యాటకులు,అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరై స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది. ఈ ఉత్సవాలు విజయవంతం కావడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు ,పత్రికా విలేకరులు ఎంతో సహకారం ఎనలేనిది గా ఉంది. అదే విధంగా దేవాలయ అభివృద్ధి కూడా మీలాంటి సహాయ సహకారాలు మెండుగా ఉండాలని, ఉత్సవాలు విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ.. ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమనందన్ కృతజ్ఞతలు తెలిపారు.

## పట్టణంలోని షాపులకు మినహాయింపు

కదిరి, మేజర్ న్యూస్: పవిత్ర రంజాన్ మాసం ఉపవాస దీక్ష కారణంగా పట్టణంలో ప్రతిరోజు రాత్రి పది గంటల వరకు షాపులు తెరుచుకొని వెసులుబాటు ఉండగా, మరో గంట పాటు మినహాయింపు ఇస్తున్నట్లు పట్టణ సీఐ డివి నారాయణరెడ్డి తెలిపారు. ఏం మాట్లాడుతూ పట్టణంలోని ముస్లిం సోదరులను దృష్టిలో ఉంచుకొని ఉపవాస దీక్షలు, వారి అవసరాల కొరకు రాత్రి 11 గంటల వరకు దుకాణాల నిర్వ హణ కోసం 11 గంటల వరకు షాపులు తెరుచు కోవచ్చని, ఆపై షాపులు మూసివేయాలని సూచించారు. చిన్నపిల్లలు అనవసరంగా వీధుల్లో తిరగవద్దని, దీనిని ఆసరాగా చేసుకొని మోటార్ సైకిల్ పై శబ్దాలు చేస్తూ నడిపిన వారి పట్ల చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే భద్రతా కారణాల దృష్ట్యా పట్నంలో మొబైల్ గస్తీ చేపడుతున్నట్లు సిఐ వివరించారు.

## బిజెపి పుట్టపర్తి టౌన్ నూతన కమిటీ ఎంపిక



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: భారతీయ జనతాపార్టీ పుట్టపర్తి టౌన్ నూతన కమిటీ ఎంపిక సమావేశం జిల్లా బిజెపి కార్యాలయంలో టౌన్ అధ్యక్షులు కళ్యాణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఆదివారం ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ బీజేపీ ఆవిర్భావం గురించి సిద్ధాంతాలు గురించి బీజేపీ దేశ వ్యాప్తంగా చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై వివరించడం జరిగింది. పట్టణ ప్రధాన కార్యదర్శులు గా నారాయణ, లక్ష్మీనారాయణ నాయక్, ఉపాధ్యక్షులుగా కుమార్, శివశంకర్ రెడ్డి, కుసుమాజయరాం, నాగేష్, సత్యమైయ్య, ట్రెజరీ గా నాగభూషణ ఆచారి, పట్టణ కార్యదర్శులుగా మధుసూదన్, భరత్, వెంకట రమణమ్మ, మధు మోహన్, నంజప్ప, రాజేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కల్లుగీత ఫెడరేషన్ కన్వీనర్ హరికృష్ణ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షుడు కొండమరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తి రాజారెడ్డి జిల్లా మీడియా కన్వీనర్ జ్యోతి ప్రసాద్ జిల్లా ధార్మిక సెల్ కన్వీనర్ బాలగంగాధర్ జిల్లా కోశాధికారి సురేంద్రబాబు,సినియర్ నాయకులు సోకే రామాంజనేయులు, రమేష్ బాబు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా వారోత్సవాలు

**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలో మార్చి 8 వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ఎస్పీ వి. రత్న ఆదేశాల మేరకు మార్చి 8 వరకు జిల్లాలో మహిళా సాధికారత వారోత్సవాలు నిర్వహించనున్నారు. వారోత్సవాలలో భాగంగా జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో మహిళల భద్రత కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా, ఓపెన్ హౌస్ ను సందర్శించిన విద్యార్థినిలకు పోలీస్ అధికారులు పోలీస్ స్టేషన్ లో జరుగు విధులు, మహిళా సహాయ కేంద్రం పట్ల అవగాహన, పోలీసులు పనితీరు, వాడే పరికరాలు, పలు రికార్డుల నిర్వహణ తదితర విషయాలపై వివరించారు. మహిళా పిఎస్ డిఎస్పి ఆదినారాయణ ఆధ్వర్యంలో మహిళ పోలీస్ కార్యాలయంలో విద్యార్థినిలకు ఓపెన్ హౌస్ కార్యక్రమం ద్వారా తెలియజేశారు. మహిళా చట్టాలు, ఫోక్సో యాక్ట్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ సామాజిక మాధ్యమాలు , సైబర్ క్రైమ్స్ పై తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. స్వీయ రక్షణ నైపుణ్యాలు, మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండాలని, అదేవిధంగా సైబర్ భద్రత



నియమాలు గురించి ప్రస్తుతం మనం టెక్నాలజీ యుగంలో ఉన్నామని, స్మార్ట్ మొబైల్స్ ఎక్కువగా వాడవద్దని, మొబైల్ ఫోన్స్ ఎక్కువగా వాడటం వలన సైబర్ క్రైమ్ లాంటి నేరాలు, జరగడానికి అవకాశం ఉందని, అనాథరైస్డ్ యాప్స్ , మొబైల్స్ లో వచ్చే లింకులు సెలెక్ట్ చేయవద్దని తెలిపారు. పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ ఆధ్వరంలో, పట్టణ సీఐ సునీత సిబ్బంది కలిసి ఆదివారం శిల్పారా మంలో హ్యాపీ అవర్స్ విత్ అండ్ ఆబ్జెక్ట్ టు ప్రొవైడ్ డెడికేటెడ్ స్పేస్ ఫర్ రిలాక్సేషన్ అండ్ అబ్జర్వేషన్ సెల్ఫ్ కేర్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.

# సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు తగవు

**- సత్వరమే సుప్రీంకోర్టు రాష్ట్రపతి జోక్యం చేసుకోవాలి - వైఎస్ఆర్సిపి అధికారం ప్రతినిధి ఆనంద రంగారెడ్డి**

మడకశిర, మేజర్ న్యూస్ :ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్తూరు జిల్లా పర్యటన లొ ప్రతిపక్ష పార్టీ వారికి ఎలాంటి పనులు చేయవద్దని చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, ఈ అనుచిత వ్యాఖ్యలపై భారత సుప్రీంకోర్టు మరియు రాష్ట్రపతి సుమోటోగా విచారణ చేపట్టాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి విజ్ఞప్తి చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,భారత రాజ్యాంగాన్ని అనుసరించి రాగద్వేషాలకతీతం గా అందరికీ న్యాయం చేస్తామని ప్రమాణం చేసిన ముఖ్యమంత్రి ఆ విషయాన్ని విస్మరించి బహిరంగంగా ఇతర పార్టీల ఓటర్లకు , సానుభూతిపరులకు ఎలాంటి లబ్ధి చేకూర్చ వద్దని ప్రకటించడం తీవ్రమైన రాజ్యాంగ ఉల్లంఘనగా ఆయన పేర్కొన్నారు. ఈ వివాదాస్పద వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు మరియు రాష్ట్రపతి సుమోటోగా విచారణ చేపట్టాలని ఆయన కోరారు. భారత రాజ్యాంగం దేశ ప్రజలకు వారికి నచ్చిన పార్టీకి ఓట్లు వేసి స్వేచ్ఛ , పనిచేసే అవకాశం కల్పించిందని, వారి అభిప్రాయాలను



వ్యక్తం చేసే హక్కు లకు ప్రజాస్వామ్యం మౌలిక సూత్రాలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, ముఖ్యమంత్రి హోదాలో ఉన్న చంద్రబాబు వ్యవహ రించడం ఆ హోదా కు తగదన్నారు. ఇప్పటికే అర్హులైన చాలామంది వైఎస్ ఆర్సిపి చెందిన వివిధ పథకాల లబ్ధి దారులకు వారికి అందవలసిన పథకాలకు అంద కుండ అడ్డుకుంటూ అన్యాయం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఈ వ్యాఖ్యలు అర్హుల కు మరింత అన్యాయం జరిగే విధంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి ఈ వ్యాఖ్యలు ఉపసంహరించుకో ని అర్హులకు పథకా లు అందే విధంగా తగు చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పరిటాల శ్రీరామ్ దృష్టికి గ్రామ సమస్యలు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ వెంట నడుస్తూ, గత ఎన్నికల్లో మెజారిటీ అందించిన, కూటమి ప్రభుత్వం ఏర్పడిన గ్రామంలో మౌలిక వసతులు, ప్రజల ఇబ్బందులు పడుతున్నామని, గ్రామంలోని సమ స్యలను పరిష్కరించాలంటూ ఆదివారం ఎస్ బ్రాహ్మణపల్లి ప్రజలు ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ను కోరారు. ఆదివారం మదనపల్లి నుండి ధర్మవరం కు వెళ్తున్న పరిటాల శ్రీరామ్ బ్రాహ్మణపల్లి గ్రామస్తులు కలచి గ్రామానికి రావాలని ఆహ్వానించడంతో పరిటాల శ్రీరామ్ గ్రామాన్ని సందర్శించారు. కూటమి ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధికి ప్రత్యేక పథకాలు అమ లు చేస్తున్న గ్రామంలో నేటికీ సక్రమంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా కాకపోవడంతో పంటలు దెబ్బ తింటున్నాయని, గ్రామంలో దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలను తొలగించి కొత్త వాటిని ఏర్పాటు చేయాలని, అదనపు స్తంభాలు ఏర్పాటు చేసి వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, విద్యుత్తు లైన్లో మార్చాలని, గ్రామంలో నెలకొన్న లో వోల్టేజి సమస్యను పరిష్కరించాలని, నీటి సమస్య తీర్చడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ప్రభాకర్, రమేష్ బాబు, క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్, తుమ్మల సూరి, బాబి, నారాయ ణస్వామి, బ్రాహ్మణ పల్లికి చెందిన వైవిఆర్ రిజర్వాయర్ అభి వృద్ధి కమిటీ చైర్మన్ జయప్రకాశ్ నాయుడు, గణపతి నాయుడు, గణపతి నారాయణస్వామి, సంకేపల్లి చెందిన రంగయ్య, సూరి, సుధాకర్ నాయుడు, అశోక్, చంద్ర, తదితరులు పాల్గొన్నారు.



## నూతన చలానాలపై వాహనదారులకు అవగాహన



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: హైకోర్టు ఉత్తర్వులు మేరకు ఆదివారం మండల కేంద్రంలోని వాహనదారులకు ఎస్ఐ మల్లికార్జున్ అవగాహన కల్పించారు. ఎస్ ఐ మాట్లాడుతూ హైకోర్టు ఆదేశాలు మేరకు మార్చి ఒకటి నుంచి కొత్త రూల్స్ అమల్లోకి వచ్చాయని, వాహనదారులకు పోలీస్ నిబంధనల మేరకు పాటించకపోతే కొత్త చలానాలతో అపరాదరసం విధించడంతో పాటు తగు చర్ల చేపడ తామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు వాహన రికార్డులు, హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్ తప్పక కలిగి ఉండాలన్నారు. నిబంధనలు పాటించని వారిపై మొదటిసారి జరిమానా, రెండోసారి పట్టుపడితే తగు చర్యలు హెచ్చ రించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే ఈరన్న..



అమరాపురం మేజర్ న్యూస్: అమరాపురం మండలం తమ్మిడేపల్లి గ్రామ నివాసి పూజారి హనుమంత రాయప్ప కుమార్తె వివాహం అమరాపురం పట్టణంలో గల వీరసేవ కళ్యాణ మండపంలో జరిగినది ఈ శుభకార్యానికి మాజీ ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభకార్యంలో పాల్గొన్నారు అనంతరం మద్దన కుంట గ్రామంలో బ్యాంకు ఉద్యోగి శివన్న నూతన గృహప్రవేశ పూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఈరన్న ఆయన తోపాటు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'ప్రైవేటు' విద్యార్థులకూ తల్లికి వందనం

## - రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత వెల్లడి - జాబ్ మేళాకు విశేష స్పందన

పెనుకొండ, మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలల్లోనూ చదువుకున్న విద్యార్థులకు తల్లికి వందనం పథకం వర్తింపజేయనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత స్పష్టం చేశారు. మహిళల ఆర్థిక అభ్యున్నతికి సీఎం చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారని, రాబోయే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా లక్షమందికి పైగా మహిళలకు కుట్టు శిక్షణ ఇవ్వడంతో పాటు ఉచితంగా కుట్టు మిషన్ కూడా అందజేయనున్నామని తెలిపారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కూడా ప్రారంభించనున్నామన్నారు. ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో ఇండియన్ డిజైన్ గార్మెంట్స్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి సవిత మాట్లాడారు. మహిళల సంక్షేమానికి టీడీపీ ప్రభుత్వాలు ప్రాధాన్యమిస్తూ వస్తున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలల్లోనూ చదుకున్న విద్యార్థులందరికీ తల్లికి వందనం పథకం వర్తింపజేయనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఇంట్లో ఎంతి మంది విద్యార్థులుంటే



అందరికీ ఈ పథకం కింద ఏటా రూ.15 వేలు అందజేస్తామన్నారు. రాబోయే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా లక్ష మందికిపైగా మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ ఇవ్వనున్నామన్నారు. శిక్షణ అనంతరం కుట్టు మిషన్ కూడా అందజేయబోతున్నామన్నారు.

త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని కూడా నెరవేర్చబోతున్నట్లు మంత్రి ప్రకటించారు. ఇండియన్ డిజైన్ గార్మెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తూ, గార్మెంట్స్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. జాబ్ మేళాలో ఎంపికైన వారికి రూ.13వేలకు పైగా వేతనంతో పాటు ఇంటెన్సివ్ లు కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు. జాబ్ మేళాకు విశేష స్పందన : ఇండియన్ డిజైన్ గార్మెంట్స్ ఆధ్వర్యంలో జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. నిర్దేశించిన సమయానికి ముందే మహిళలు, యువకులు మంత్రి క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. అధిక సంఖ్యలో మహిళలతో పాటు యువకులు కూడా ఈ జాబ్ మేళాలో పాల్గొన్నారు. జాబ్ మేళాలో పాల్గొన్నందరికీ ఉచిత భోజన వసతి సదుపాయాలను మంత్రి సవిత కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 6301107116

## అనుమతులు కొంత.. అమ్మకాలు కొండంత

# ఎక్కడ చూసినా కల్లు దుకాణాలు

**పరిగి మేజర్ న్యూస్:** కల్లు మాఫియాలో ఎవరైనా ఎప్పుడైనా చేరవచ్చు కానీ ఒకసారి పరిచయాలు పెంచుకున్న తర్వాత రాజీనామా చేయలేరు. ఇక్కడ కేవలం ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం వారి డబ్బుతో వీరికి లాభం. ఎవరైనా గేమ్ నుంచి తప్పుకోవాలని చూస్తే గేమ్ నుంచి ఓడిపోయినట్లే అని చిన్న పిల్లలకు పాఠాలు చెప్పే టీచర్లలా కనిపిస్తారు ఆ వ్యాపారవేత్త .ఎవరైనా వీరి సిద్ధాంతాలను ఎదిరిస్తే వారి సిద్ధాంతాలను వంచిస్తాం ఇక్కడ స్నేహమైనా మర్యాద అయినా నమ్మకమైన వీటి వెనకాల ఉన్న లాభం కోసమే!



పరిగి మండలం వ్యాప్తంగా కల్లు దుకాణాలకు కొంత అనుమతులు ఉంటే వాటిలో అనుమతులు లేని షాపులు దాదాపుగా ఊరూర కల్లు దుకాణాలే . గ్రామాల్లో నివాస ప్రాంతాలకు దూరంగా ఉండాలి గ్రామాల్లో పంచాయతీ పరిమిషన్స్ ఉండాలి కల్లు దుకాణాల్లో ఒక బాటిల్ ఒక లీటర్ 50 రూపాయలు ఉదయం నుంచి దాదాపు రాత్రి పది గంటల వరకు నడుస్తూనే ఉంటుంది కల్లుని చట్ట ప్రకారంగా సైకిల్ బైక్ మీద తీసుకొని పోవాలి ఎవరి పేరు మీద లైసెన్స్ ఉంటుందో వారే దానిని విక్రయించాలి అయితే మరి ఇది పూర్తిగా విరుద్ధంగా నడుస్తుంది.వీళ్లందరికీ వీళ్ళ యజమాని పెద్దపెద్ద వాహనాల్లో చెప్పిన టైం కన్నా 20 నిమిషాల ముందే తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నాడు. ఎవరైనా చెకింగ్ వస్తున్నారు అంటే అధికారుల కన్నా వాళ్ళ దగ్గర ఉన్న డ్రైవర్లతో సంబంధాలు బాగా ఉంటాయి అని ఎక్కడికి వెళుతున్నారు విషయాలు తెలుసుకోవడం కోసం వీరిని పర్సనల్గా మెయింటైనింగ్ చేస్తారని ఆరోపణలు కూడా బలంగా వినిపిస్తున్నాయి . స్వాతంత్రం వచ్చిన తర్వాత చాలా రాష్ట్రాల్లో కల్లు దుకాణాలు అమలులోకి వచ్చాయి అప్పట్లో వాళ్లకు ఉన్న నమ్మకము ఆశయమో తెలియదు కానీ ఇప్పటికీ గ్రామాల్లో కల్లు దుకాణాలు అలానే మూడు పువ్వులు ఆరు కాయలుగా పరిమళిస్తూనే ఉంది. జనాభా పెరుగుదలతో కల్లు తాగే వారి సంఖ్య పెరగడం మరోవైపు ఈత తాటి చెట్ల సంఖ్య తగ్గడం స్వచ్ఛమైన కల్లు లభ్యత బాగా తగ్గింది దాంతో కల్తి కల్లు మార్కెట్లోకి ప్రవేశించి



రాజ్యం ఏలుతుంది. కల్తీకల్లు (కృత్రిమ కల్లుగా ) విపరీతంగా అమ్ముతున్నారు కల్తీ కళ్ళలో 100% ఆరోగ్యానికి హానికరమైన రసాయన పదార్థాలు ఉంటాయి ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో దళితులు బానిసలు కావడంతో అర్ధ ఆయుష్షుతో కొంతమంది పనిచేయడానికి వీలు కాకుండా కాళ్లు చేతులు పట్టేయడం ఏ పని చేయ డానికి శరీరం సహకరించకపోవడం ముఖ్యంగా కృత్రిమ కల్లుకు బానిసలు గా మారిపోతున్నారు. కొన్ని నెలలు ఈ కల్లు కనబడకపోతే అక్కడక్కడ గ్రామాల్లో ప్రజలు తీవ్రమైన అనారోగ్యాలతో బెంగళూరుకు చెందిన నిమన్స్ లో గతంలో చూపించుకొంటున్నట్లు సమాచారం. ఇంకో విశేషం ఏమిటంటే అధికారులంతా సవ్యంగా జరుగుతోందని భవన కలుగజేస్తున్నారు. ప్రజలు విస్కీలు బ్రాందీలు ఎక్కువ రేటు ఉండటంతో వాటికన్నా తక్కువ ధరకే లభిస్తుంది. ఆ మత్తు తొందరగా పడుకునేలా చేస్తుంది కల్లు యజమానులు మాటలు తీపిగా ఉండటంతో కల్లులో కొంచెం తీపి కలపడంతో దీనికి అలవాటు పడ్డారు రోజురోజుకు వదిలించుకోలేని వ్యసనం లాగా తయారైపోతున్నారు. అప్పట్లో 150 సంవత్సరాల క్రితం కార్లమార్క్స్ అనే పితామహుడు ఇలా అన్నాడు మానవ సంబంధాలు అన్ని ఆర్థిక సంబంధాలే అని అయితే కల్లు యజమానులకు సంబంధించిన కొన్ని ముఖ్యమైన విషయాలు పాఠకులకు వందకు వందశాతం నేటి దినపత్రిక సూర్యలో మరో కథనంలో ప్రచురిస్తాం.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి

## ధర్మవరం పట్టు చీరల ప్రదర్శన కోసం రాష్ట్రపతి నుండి ఆహ్వానం అందుకున్న

# ధర్మవరం డిజైనర్ నాగరాజు

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** న్యూఢిల్లీలోని ప్రెసిడెంట్ రాష్ట్రపతి భవన్ నుండి శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన డిజైనర్ జూజారు నాగరాజుకు ఆహ్వానం అందినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ తనకు రాష్ట్రపతి భవన్ నుండి ఆహ్వానం అందడం సంతోషదాయకమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేనేతను ప్రోత్సాహం కలిగించుటకు వివేదితకా అమృత్ మహెూత్సవంలో భాగంగా మన ధర్మవరం పట్టుచీరల ప్రదర్శన ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా ఈ ప్రదర్శనలో నాకు ఎక్స్పో నిర్వహణకు కూడా రావడం సంతోషదాయకం అని తెలిపారు. గత సంవత్సరం ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గవర్నర్ విందుకు కూడా తాను వెళ్లడం జరిగిందని, ఇది జీవితంలో మరుపురాని ఘటన అని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. దేశ రాజధానిలో ధర్మవరం పట్టుచీరల ప్రత్యేకతలను తెలుపుట ఎంతో గొప్ప విషయము అని తెలిపారు. అంతేకాకుండా చేనేత కార్మికుల కష్టసుఖాలను కూడా తెలపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూజారు నాగరాజు తో పాటు మార్కండేయ పాల్గొంటారని తెలిపారు.





## సిపిఐ ఆధ్వర్యంలో నేడు జరిగే ధర్నాను జయప్రదం చేయండి..

మడకశిర మేజర్ న్యూస్:సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుతో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే మహా ధర్నాను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని మడకశిర నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి ఆర్,జి,పవిత్ర తెలియజేశారు ఈ సందర్భంగా ఆమె ఆదివారం రోజు మడకశిర పట్టణ పరిధిలో గల చౌటుపల్లి గ్రామాన్ని సందర్శించి..ఇల్లు లేని పేద ప్రజల వద్ద నుండి వినతి పత్రాలు స్వీకరించారు ఈ కార్యక్రమానికి సిపిఐ పవిత్ర తో పాటు ముఖ్య అతిథులుగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి,రామచంద్రయ్య,రైతు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ,కాటమయ్య,పాల్గొని అనంతరం మాట్లాడుతూ..2024 ఎలక్షన్ కు ముందు కూటమి ప్రభుత్వం తెలియపరచిన సూపర్ సిక్స్ పథకాలను వెంటనే పేద ప్రజలకు అందేలా అమలు పరచాలని అంతేకాకుండా ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్క పథకం ప్రజలకు అందాలని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ డిమాండ్ చేశారు పేద ప్రజల కోసం అహర్నిశలు పోరాటం జరుపుతూ.. సోమవారం రోజు సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మహా ధర్నాను నిర్వహిస్తున్నామని ఈ ధర్నాలో ప్రతి ఒక్కరూ పాలు పంచుకుని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రామాంజనేయులు, నాగేంద్ర,అక్కమ్మ, ప్రమీల,ధనుంజయ, శివమ్మ,నజరిన్, ముంతాజ్, ముబీనా, దేవిరమ్మ, మెట్డబండప్ప, వెంకటమ్మ, ముద్దక్క, గౌరమ్మ, శృతి, నాగజ్యోతి,ఈశ్వరమ్మ, పాల్గొన్నారు.

## ఘనంగా స్నేహ వివాహ నిశ్చయ తాంబూలాలు



శింగనమల,మేజర్ న్యూస్ : శాసన మండలి మాజీ సభ్యులు,ఏపీ పంచాయతీ రాజ్ ఛాంబర్ జాతీయ అధ్యక్షులు వై.వి.బి.రాజేంద్ర ప్రసాద్ కుమార్తె స్నేహ వివాహ నిశ్చయ తాంబూలాల వేడుకలు విజయవాడలోని ఉయ్యూరు గ్రామంలో నిర్వహించారు. నిశ్చితార్థ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్,అనంతపురం టిడిపి పార్టీ అధికార ప్రతినిధి మరియు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్య నిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి,మాజీ ఎంపీపీ ఇస్మాయిల్, ఉమ్మడి అనంతపురం సర్పంచుల సంఘం అధ్యక్షులు గోనుగుంట్ల భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లికి హాజరైన వైసీపీ నాయకులు

అగళి మేజర్ న్యూస్: స్థానిక ఆర్. కె. కళ్యాణమండపంలో ఆదివారం జరిగిన నరసాంభూది సర్పంచ్ వెంకటస్వామి కుమారుడు పవన్ కుమార్ వివాహ శుభా కార్యానికి మడకశిర నియోజకవర్గం సమన్వయకర్త ఈరలక్కప్ప, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి రొల్ల జడ్పిటిసి అనంతరాజు , రాష్ట్ర వక్కలిగ అనుబంధ సంఘం విభాగం అధ్యక్షుడు రంగేగౌడ, మాజీ రాష్ట్ర వక్కలిగ కార్పోరేషన్ అధ్యక్షురాలు నళిని,జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి, మాజీ మండల కన్వీనర్ మహేంద్ర,కోఆప్షన్ మెంబర్ నసీర్ సాబ్, ఎంపీటీసీలు సతీష్ గౌడ, బసవరాజు,సదానంద ఆరాధ్య, సర్పంచ్ ముద్ద రాజు, నాయకులు మల్లికార్జున గౌడ్, ఇరిగేపల్లి విశ్రాంత టీచర్ హనుమంతరాయప్ప తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారికి పెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా హాజరైన వైకాపా నాయకులకు పూలదండలు వేసి శాలువా కప్పి సన్మానించారు.



# చేనేతకు రాష్ట్ర బడ్జెట్లో తీవ్ర అన్యాయం

**-ఏపీ చేనేత కార్మిక సంఘం**
**జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** చేనేతకు రాష్ట్ర బడ్జెట్లో తీవ్రమైన అన్యాయం జరిగిందని ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత పరిశ్రమపై లక్షలాదిమంది ఆధారపడి జీవిస్తున్నారు అని, దాదాపుగా లక్ష మగ్గాలు పైగా కలిగి ఉండి ఐదు లక్షల పైగా కుటుంబాలు పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారు అని తెలిపారు. వ్యవసాయం తర్వాత అతి ఎక్కువ మందికి ఉపాధి చూపించే పరిశ్రమగా ఉన్నది అని, బడా పెట్టుబడిదారులకు పరిశ్రమ పెట్టుకుని రూ.1000ల నుండి రూ.10,000ల వరకు ఉపాధి కల్పిస్తారనే పేరుతో వారికి వేల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తూ ప్రోత్సహించడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. లక్షల మందికి ఉపాధి చూపిస్తున్న చేనేత పరిశ్రమకు కేవలం బడ్జెట్లో రూ.115.70కోట్లు కేటాయించడం దారుణం అని మండిపడ్డారు. ఇది చేనేత కార్మికులపై చిన్న చూపు చూస్తున్నారు అని మండిపడ్డారు. అది కాక ఇందులో త్రిఫ్ట్ ఫండ్ కి రూ.5 కోట్లు మాత్రమే చేనేత సహకార సంఘ సభ్యులకు మాత్రమే ఉపయోగపడుతుంది అని, ఎన్ సి డి సి కి రూ.5కోట్లు యూనిటీ మాల్ రూ.66కోట్లు కేటాయించడం, చేనేత కార్మికుల దగ్గరకు వెళ్లదు అని తెలిపారు. ఇందులో కేవలం ఐదు కోట్లు మాత్రమే చేనేత కార్మికులకు లబ్ధి కలుగుతుంది అని తెలిపారు. మిగిలిన రూ.110కోట్లు అలంకారప్రాయంగా ఉంది అని, నేతన్న నేస్తం రూ.24వేలు ఊసే లేకపోవడం దారుణమని తెలిపారు. గత ఎనిమిది సంవత్సరాలుగా సహకార సంఘాలకు ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలు యారన్ సబ్సిడీ, పావలా వడ్డీ, రిబేటు, త్రిఫ్ట్ ఫండ్, మార్కెట్ ఇన్సెంటు బకాయి చెల్లించే ఊసే బడ్జెట్లో కనిపించలేకపోవడం బాధాకరమన్నారు. భారతదేశ స్వాతంత్రం పొందిన తర్వాత చేనేతలకు ఇంత దారుణమైన బడ్జెట్ కనీ విని ఎరుగము అని బాధలు వ్యక్తం చేశారు. వాగ్దానాలు చేయడంలో ఆరితేరిన చంద్రబాబు నాయుడు నేతన్న నేస్తం కంటే మెరుగైన పథకాలను అందిస్తామని చెప్పి బడ్జెట్లో ఆ ఊసే లేకపోవడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. చేనేత వస్త్రాలపై జిఎస్టి, రియంబర్స్మెంట్ అమలు చేస్తున్నామని నమ్మబలికి బడ్జెట్లో ఆ ఊసే లేదు అని తెలిపారు. ఇంత దారుణమైన మోసం చేనేత కార్మికులు ఎన్నడూ ఊహించలేదు అని తెలిపారు. నేతన్నల ఆగ్రహం కట్టలు తెంచుకోకముందే బడ్జెట్ను సవరించి, తమ తప్పును సరిదిద్దుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ, ప్రభుత్వం మార్పు రాకపోతే పోరాటాలకు సిద్ధం అని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బడ్జెట్ పై చర్చించేందుకు కర్నూలు జిల్లా లో చేనేత కార్మిక సంఘం విస్తృత స్థాయి సమావేశం మార్చి 9వ తేదీకు కార్యక్రమం రూపొందించుకునేందుకు సమావేశం అవుతున్నట్లు వారు తెలియజేశారు.

## బాబా ఆలయానికి విరాళం అందజేసిన భక్తాదులు



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని సాయి నగర్ లో వెలసిన శ్రీ షిరిడి సాయిబాబా ఆలయమునకు పలువురు భక్తాదులు విరాళమును కమిటీ వారికి అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ వారు మాట్లాడుతూ ఓ భక్తుడు అన్నదానమునకు పదివేల రూపాయలు విరాళం ఇవ్వడం జరిగిందని, అదేవిధంగా టీ ప్రభాకర్ అను భక్తుడు నూతనంగా నిర్మాణమవుతున్న శివాలయమునకు పదివేల రూపాయలు విరాళం ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా భక్తాదుల పేరిటన ప్రత్యేక పూజలను నిర్వహించి ఘనంగా సన్మానించడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే ఆలయం ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోందని వారు తెలిపారు. అతి త్వరలో శివాలయం నిర్మాణం పూర్తి అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పయ్యావుల శ్రీనివాసులు, టీడీపీ నాయకులు

కూడేరు మేజర్ న్యూస్ : కూడేరు మండలం శ్రీ సంగమేశ్వర స్వామి దేవాలయం టీటీడీ కళ్యాణ మండపం నందు ఆదివారం అరవకూరు గ్రామ టీడీపి నాయకులు గ్రామ అధ్యక్షులు అంకె శ్రీరాములు గారి మేన కోడలు పెళ్లికూతురు చైతన్య పెళ్లి కుమారుడు ఉదయకుమార్.లు నూతన వదువరులును టీడీపీ సీనియర్ నాయకులు. పెళ్లి వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వారి తో పాటు ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ మురళి. ప్రధాన కార్యదర్శి గుండా శివయ్య. మండల నాయకులు రోలర్ నాగరాజు. సుధాకర్. పుట్టా.నరేష్.బాట వెంకటేష్. రాజు. అక్కులప్ప. అరవకూరు టీడీపీ నాయకులు. గ్రామ అధ్యక్షులు బంది శ్రీరాములు. మాజీ సర్పంచ్ వెంకటరముడు. కవుల నారాయణ. ఈశ్వరయ్య. బంది.సంగప్ప.బంది అంజి.పిల్డ్ అసిస్టెంట్ వెంకటేష్.గ్రామ కమిటీ సబ్యుల అశోక్. ఆయకట్టు సభ్యులు శేఖర్.బట్టి సంగప్ప.పూజారి సుబ్బారాయుడు, స్కూల్ చైర్మన్ పెద్దన్న.శంకరయ్య. తోపుదుర్తి ఓబులేశు, కవుల మంజునాథ్.కురుబ ఆంజనేయులు.అంకె దేవేంద్ర.అశోక్.వీరితోపాటు పలువురు పాల్గొన్నారు.



## బీటెక్ విద్యార్థి ఆత్మహత్య



నల్లమాడ, మేజర్ న్యూస్ :మండలంలోని వేళ్ళ మధ్య గ్రామానికి చెందిన బీటెక్ విద్యార్థి ప్రేమ సాయి (21) ఆదివారం మధ్యాహ్నం పురుగుల మందు తాగి ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. గ్రామస్తులు, కుటుంబ సభ్యుల వివరాల మేరకు.. వెలమతి గ్రామానికి చెందిన వెంకటపతి కుమారుడు ప్రేమ సాయి చిత్తూరు లోని ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల నందు రెండో సంవత్సరం చదువుతున్నారు. ఆదివారం ఇంటిలో ఉన్న పంటలకు పిచికారి చేసే మందులు సేవించి ఆత్మహత్య యత్నానికి పాల్పడగా, కుటుంబ సభ్యులు గమనించి కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ మృతి చెందినట్లు బంధువుల తెలిపారు. నల్లమాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థి ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

## మానవ సేవలు అందరూ అలవర్చుకోవాలి

**– దండు వెంకటరాముడు కుటుంబ సభ్యులు**

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : మానవ సేవలు అందరూ అలవర్చుకోవాలని ధర్మవరం మాజీ సాగునీటి సంఘం అధ్యక్షుడు దండు వెంకటరాముడు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మండల పరిధిలోని గొట్లూరు అనాధశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కుటుంబ సభ్యులు మాట్లాడుతూ దండు వెంకటరాముడు సాగునీటి సంఘం అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఎంతో మంచి గుర్తింపు పొందడం జరిగిందని, వారికి నివాళులర్పిస్తూ ఇటువంటి సేవా కార్యక్రమాలను నిర్వహించుట మాకెంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. అనంతరం ఆశ్రమ నిర్వాహకులు ప్రఫుల్ల చంద్ర ఆ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు దండు వెంకటేష్, భువనేశ్వరి, వెన్నెల, పవన్ కుమార్, బాలాజీ, శ్రీదేవి, లలిత, తేజస్విని తదితరులు పాల్గొన్నారు.



# ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు

## - దంపతులకు గాయాలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర పరిధిలోని తపోవనం వద్ద ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొన్న సంఘటనలో దంపతులకు తీవ్ర గాయాలయ్యాయి. తపోవనం నుంచి రుద్రంపేట వరకు వెళ్లేందుకు హైవే పై వెళుతుండగా ఒక్కసారిగా ఎదురుగా వచ్చిన కారు ఢీకొనడంతో దంపతులు కిరణ్ కుమార్, రమ్య లకు గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన దంపతులను అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. రాంగ్ రూట్ లో వచ్చి ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుందని వారు తెలిపారు. తీవ్రంగా గాయపడిన వారిని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# లక్ష శివలింగాల నిమజ్జనం...





అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం శివబాలయోగి మహారాజ్ ఆశ్రమం లో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని లక్ష శివలింగాల ఘనంగా నిర్వహించిన అనంతరం ఆదివారం బుక్కరాయసముద్రం చెరువు కట్ట అయ్యప్ప స్వామి గంగమ్మ గుడి దేవాలయం వద్ద ఉన్న చెరువులో లక్ష శివలింగాలను నిమజ్జనం చేశారు. గంగమ్మకు చీర సారే సమర్పించి ఒడిబియ్యం పెట్టి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన తర్వాత చివరి జ్ఞానులను నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు జూటూరు అరవింద్, కలవల మల్లికార్జున, చిప్పగిరి సురేష్, వైస్ ప్రెసిడెంట్ దేవరాజు, జూటూరు మహేష్ బాబు, చెన్నకేశవులు, శ్రీనివాసులు విశ్వనాథ లక్ష్మీనారాయణ నాగభూషణం, మామ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి..

## - బీసీ నేల జబ్బల శ్రీనివాసులు - హాలో బీసీ చలో ఢల్లీ గోడ పత్రికలు విడుదల




అనంతపురం విద్య మేజర్ న్యూస్ : చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం దక్షిణ భారతదేశ అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని ప్రెస్‌క్లబ్ నందు హలో బీసీ చలో ఢల్లీ కార్యక్రమం గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం దక్షిణ భారతదేశ అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు మాట్లాడుతూ.. బీసీ జన గణన చేయాలని దేశంలో అత్యధికంగా ఉన్న బీసీలకు తగిన న్యాయం చేయాలంటే చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని బీసీ ప్రధాని నరేంద్రమోడీ సహాయ సహకారాలతో ఈ కల సాకారం చేసుకోవాలని బీసీలకు పిలుపునివ్వడం జరిగింది. బడ్జెట్‌లో బీసీలకు తగిన ప్రాధాన్యత నిస్తూ, బీసీలకు నిధులు కేటాయించడం నిజంగా అభినందనీయమని, ఇందుకు సహకరించిన సీఎం చంద్రబాబు నాయుడుని, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ని, మంత్రి నారా లోకేష్‌కి ఈ పత్రిక ముఖంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ఈనెల 13న 14న ఢల్లీలో ఏర్పాటు చేసినటువంటి బీసీల చర్చావేధికలో ప్రతి బీసీ పాల్గొని జయప్రదం చేసి వారి వారి అభిప్రాయాలను తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం దక్షిణ భారత దేశ ప్రధాన కార్యదర్శి వశీకేరీ లింగమూర్తి, దక్షిణ భారతదేశ కార్య నిర్వాహక కార్యదర్శి చిరుతల విఠల్ గౌడ్, కురుబ యువత రాష్ట్ర యువత అధ్యక్షులు కోటి సురేష్, కురుబ సంఘం రాష్ట్ర ఈసీ మెంబర్ దివిటీ సోమశేఖర్, రాష్ట్ర సలహాదారు వశీకేరి శివ, రాష్ట్ర న్యాయ సలహాదారు రాగి గోపాల్, సత్యసాయి జిల్లా యువత అధ్యక్షులు పామళ్ళ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి కుంటలో పడి బాలుడు మృతి



తాడిపత్రి మేజర్ న్యూస్ : నీటి గుంటలో పడి బాలుడు మృతి చెందిన విషాద ఘటన తాడిపత్రి మండల పరిధిలోని నాపరాతి పరిశ్రమల చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు మండల పరిధిలోని చుక్కలూరు గ్రామం దగ్గరలో ఉన్న మారుతి నల్లబండలు ఫ్యాక్టరీలో ప్రమాదవశాత్తు గౌతమ్ నంద (3) అనే బాలుడు నీటి గుంతలో పడి మృతి చెందినట్లు తెలిపారు. గమనించిన తల్లిదండ్రులు, బంధువులు గుంతలో నుండి బాలుని వెలికి తీసి వెంటనే తాడిపత్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాలున్ని వైద్యులు పరిశీలించి మృతి చెందినట్లు నిర్ధారించారు.

# చంద్రబాబు రాష్ట్రానికా ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీకా.?

- వైసిపి వాళ్లకు పనులు చేయొద్దని చంద్రబాబు వ్యాఖ్యలు చేయడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం
- జగన్ సీఎంగా ఉన్నప్పుడు పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేశారు
- వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి
- రాజ్యాంగానికి విరుద్ధంగా చంద్రబాబు వ్యాఖ్యలు - మాజీ మంత్రి సాకే శైలజనాథ్




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి డైరెక్ట్‌గా కానీ, ఇన్ డైరెక్ట్‌గా కానీ పనులు చేయకూడదని, అధికారుల సమావేశంలో ముఖ్యమంత్రి హెూదాలో చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను చూస్తే ఆయన రాష్ట్రాని కా ముఖ్యమంత్రి? తెలుగుదేశం పార్టీకా? లేక కూటమి ప్రభుత్వానికి మాత్రమేనా? రాష్ట్ర ప్రజలందరికీ కాదా అని వైసిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, పార్టీ నాయకులు, మాజీ మంత్రి సాకే శైలజనాథ్ ప్రశ్నించారు. ఆదివారం స్థానిక వైసీపీ జిల్లా కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని, సీఎంగా రాజ్యాంగ బద్ధంగా ఉన్న వ్యక్తి ఇలా మాట్లాడడం తగదని. తక్షణం ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి సీఎంగా ఉన్నప్పుడు అందరినీ సమానంగా చూడాలని,టీడీపీ, బీజేపీ, జనసేన వాళ్లకు మాత్రమే చంద్రబాబు ముఖ్యమంత్రా? మీకు ఓటు వేసిన వాళ్లకు మాత్రమే మీరు ముఖ్యమంత్రి కాదా అని ప్రశ్నించారు. దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి కూడా చంద్రబాబులా మాట్లాడలేదన్నారు.వైఎస్ జగన్ సీఎంగా ఉన్నప్పుడు సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చూడాలని సాక్షాత్తు అధికారుల సమావేశంలోనే దిశానిర్దేశం చేశారన్నారు. చివరకు మా పార్టీకి ఓటు వేయని వారికి కూడా పథకాలు అందించాలని చెప్పిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు.పార్టీల వారీగా విభజించి జగన్ ఏనాడూ పాలన చేయలేదన్నారు.చంద్రబాబు ఇలా వ్యాఖ్యలు చేయడం మొదటిసారి కాదని. గతంలో కూడా "మేం వేసిన రోడ్ల మీద మీరు తిరుగుతున్నారు. మీరు నాకు ఓటు వేయకపోతే నేనెందుకు మీకు పనిచేయాలి" అని సాక్షాత్తూ ముఖమంత్రి హెూదాలోనే చంద్రబాబు చెప్పారని ఆయన గుర్తు చేశారు.చంద్రబాబు, లోకేష్‌లో రాజ్యాంగేతర శక్తులుగా మారుతున్నారని, కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.ఐదేళ్లు, పదేళ్ల క్రితం జరిగిన ఘటనలపై కూడా కేసులు పెడుతున్నారు. ఈ రోజు అధికారం ఉంది కదా అని ప్రతిపక్షాలను అణగదొక్కడానికి ప్రయత్నిస్తున్నారన్నారు.జగన్ సీఎంగా ఉన్నప్పుడు మీలాగే ఆలోచించి ఉంటే ఈ రోజు మీరు ఉండేవాళ్లా? అని ప్రశ్నించారు.గతంలో రాజశేఖరరెడ్డి సీఎంగా ఉన్న సమయంలో బాలకృష్ణ ఇంట్లో ఓ ఘటన జరిగితే దాన్ని మేం రాజకీయం చేయలేదని,సంక్షేమ పథకాలు వైసీపీ సానుభూతిపరులకు అందకూడదన్నట్లు చంద్రబాబు చెబుతున్నారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని,చంద్రబాబు తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోకుంటే ముఖ్యమంత్రి పదవికి అనర్హుడని పేర్కొన్నారు.మాజీ మంత్రి సాకే శైలజనాథ్ మాట్లాడుతూ వైసిపి వాళ్లకు పనులు చేయొద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యలు రాజ్యాంగ విరుద్ధమని, చేసిన ప్రమాణానికి విరుద్ధంగా చంద్రబాబు వ్యవహార శైలి ఉందని, ఈ వ్యాఖ్యలతో ముఖ్యమంత్రి చంద్రబాబు తన స్థాయిని దిగజార్చుకున్నారన్నారు.వైఎస్సార్ సీపీ కార్యకర్తలకు సంక్షేమం %-% అభివద్ధి అందకూడదంటే ఎలా?కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందించిన ఘనత వైఎస్సార్, వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు.వైఎస్ జగన్ పాలన చూసి చంద్రబాబు నేర్చుకోవాలన్నారు.అంతఃకరణ శుద్ధితో పనిచేయాలని భారత రాజ్యాంగం చెబుతోంది. సీఎం, మంత్రులు రాగద్వేషాలకు అతీతంగా పనిచేయాలన్నారు. వైఎస్ జగన్, ఆయన కుటుంబ సభ్యులపై అసభ్య పదజాలంతో టీడీపీ కూటమి నేతలు పోస్టింగ్స్ పెడుతున్నారని, అయినప్పటికీ ఎక్కడా పోలీసులు చర్యలు తీసుకోవడం లేదని,టీడీపీ కూటమికి చట్టం చుట్టమా అని ఆయన ప్రశ్నించారు.

# సెంట్రల్ యూనివర్సిటీ ఫీజులు నియంత్రించాలి..

- కేంద్ర బడ్జెట్లో సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులను మోసం చేసిన కేంద్ర ప్రభుత్వం
- ఎక్స్ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఎస్ఎఫ్ఐ కార్యదర్శి జార్జి మేరీ
- బుక్కరాయసముద్రంలో ఆర్డిటి పాఠశాల లో అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీ 3వ మహాసభ
- నూతన కార్యదర్శి సూర్యవంశీకృష్ణ అధ్యక్షురాలు అన్నా అనసున్ ఎన్నిక




అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం సెంటర్ యూనివర్సిటీ మూడో మహాసభ బుక్కరాయసముద్రం ఆర్డిటి పాఠశాలలో నిర్వహించారు. ఈ మహాసభలను ఎక్స్ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ గారు ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మాజీ ఎస్ఎఫ్ఐ కార్యదర్శి మేరీ జార్జి హాజరు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతుర్ పరమేష్ జిల్లా అధ్యక్షుడు సిద్దు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర విభజన చట్టాలలో భాగంగా వెనుకబడిన అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీకి కేటాయించడం జరిగింది విభజన జరిగిన పది సంవత్సరాలు తర్వాత సెంట్రల్ యూనివర్సిటీ కొంత పూర్తిస్థాయిలో ప్రారంభించడం జరిగింది. ఇప్పటికి సెంట్రల్ యూనివర్సిటీలో పూర్తిస్థాయిలో తరగతి గదులు హాస్టల్ భవనాలు అమ్మాయిలకు రక్షణ కరువైంది దేశంలో ఎక్కడ లేనంత విధంగా అనంతపూర్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులపై ఫీజులు భారం పడుతుంది ఒకవైపు సెంట్రల్ యూనివర్సిటీ అభివృద్ధి చేయవలసిన కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి పూర్తిగా మర్చిపోయి యూనివర్సిటీ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. దానికి ప్రధాన నిదర్శనం మొన్న జరిగిన బడ్జెట్ సమావేశాల్లో సెంట్రల్ యూనివర్సిటీకి బడ్జెట్ కేటాయించుకోకుండా యూనివర్సిటీ విద్యార్థులను ఆంధ్రప్రదేశ్ ప్రజలను పూర్తిగా మోసం చేసింది యూనివర్సిటీలో సమస్యల పరిష్కారం కోసం సంపూర్ణ తరగతి గదులు సంపూర్ణ హాస్టల్ భవనాలు ఫీజులు నియంత్రణ సాధన కోసం అదేవిధంగా కేంద్రం ప్రభుత్వం సెంట్రల్ యూనివర్సిటీ అభివృద్ధి నిధుల సాధన కోసం భవిష్యత్తులో పోరాటం నిర్వహించుకోవడం కోసం ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ యూనివర్సిటీ మూడో మహాసభ నిర్వహించడం జరుగుతుంది ఈ మహాసభ నుంచి యూనివర్సిటీ సమస్యల పరిష్కారం కోసం అజెండాగా తీసుకొని భవిష్యత్తులో పోరాటాలు నిర్వహించుకోవడం కోసం ఈ నూతన 21 మందితో కార్యవర్గం ఎన్నుకోవడం జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ యూనివర్సిటీ ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ 21 మందితో ఏకాగ్రత ఎన్నుకోవడం జరిగింది.

కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వీనర్ రజిత ఉపాధ్యక్షుడు తరిమెల గిరి సహాయ కార్యదర్శి భీమేష్ జిల్లా కమిటీ సభ్యులు సోము, సాయి ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ సీనియర్ నాయకులు జినీత్, వంశీ, తనై తదితరులు పాల్గొన్నారు.




# 9నెలల్లో రూ.69 లక్షలు సీఎంఆర్ఎఫ్ ఇచ్చాం

## – చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : అనారోగ్యం బారిన పడి ప్రైవేట్ ఆసుపత్రిలలో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి 9 నెలల్లో 50 మందికి 69 లక్షలకు పైగా సీఎంఆర్ఎఫ్ నిధులు ఇచ్చామని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అర్బన్ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో 9వ విడత కింద ఇద్దరు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. లక్ష్మీ నగర్ కు చెందిన హనుమక్కకు 36 వేల రూపాయలు, నాలుగవ రోడ్డుకు చెందిన రఫీద్దీన్ కి 2లక్షల 17వేల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే దగ్గుపాటి అందజేశారు. చెక్కులు అందుకున్న బాధితులు ఎమ్మెల్యే దగ్గుపాటికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటివరకు అర్బన్ నియోజకవర్గ పరిధిలో 50 మందికి 9 విడతల్లో 69 లక్షల 16వేల 183రూపాయలు సాయం చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అడిగిన వెంటనే నియోజకవర్గంలో బాధితులకు సాయం అందిస్తున్నారన్నారు. రాజకీయాలకతీతంగా సీఎంఆర్ఎఫ్ అందిస్తున్నట్లు చెప్పారు. అప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో నియోజకవర్గ అభివృద్ధి వేగంగా జరుగుతోందని.. నెంబర్ వైపు సంక్షేమ పథకాలు కూడా అన్ని వర్గాలకు అందుతున్నాయన్నారు. అర్బన్ నియోజకవర్గ ప్రజల తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు తొండపునాటి రమేష్, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, టిడిపి నగర ఉపాధ్యక్షుడు గోళ్ల సుధాకర్ నాయుడు, బెస్ట్ సాధికార కమిటీ రాష్ట్ర నాయకుడు చేపల హరి, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సైపుధిన్ తదితరులు పాల్గొన్నారు.